ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్. నార్ల వెంకటేశ్వరరావు 1.12.68

Telephone 4343

సంపుటి 9 సంచిక 150 విజయవాడ డిసెంబరు 2, 1968 సోమవారం 6 పేజీలు 12 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా కాని	పోస్టు ద్వారా కాని
ఒక మాసానికి	3 75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22 50	30 00
ఒక సంవత్సరానికి	45 00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, బాక్సు 324 విజయవాడ-2.

విశ్వకవి విద్యానికేతన్

(ఆదర్శ గ్రామీణ విద్యాలయం)

జమీగొలేపల్లి (P O) కృష్ణాజిల్లా

* నర్సరీ నుండి మెట్రిక్ వరకు చదువుకోవచ్చు
* హాస్టల్ సౌకర్యము కలదు

వివిధ తరగతులలోని అడ్మిషన్లు డిసెంబరు 1 నుండి 15 వరకు

N B అనుభవముగల టీచర్లు ఉపాధ్యాయులు కావలెను

ఒక ముంబు Ch జనార్దనరావు

వ్యవస్థాపకులు

60 కోట్ల వ్యయంతో వ్యవసాయాభివృద్ధి పథకాల అమలు

ప్రపంచం బ్యాంకి బృందంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారుల చర్చలు

రష్యాలో బయల్పడిన కొత్త సంస్కృత రచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—దక్షిణ తజికిస్తాన్‌లోని కవిర్—కలా అను ప్రదేశంలో ఎనిమిదవ శతాబ్దినాటి దేవాలయ శిథిల త్రవ్వకాలలో ఒక చిన్న దారు రథన మొకటి బయల్పడింది. దాని మీద ఇండియన్ బ్రాహ్మి లిపిలో వ్రాసిన పెక్కు అక్షరాలున్నాయి.

ఈ లిపి ఏడవ శతాబ్దపు బౌద్ధ రచనలలో భాగమని భావిస్తున్నారు. ఇంతకు ముందు ఉజ్బెకిస్తాన్, తుర్కమానియా వేలలో బౌద్ధ విషయాలతో కూడిన ఇదే విధమైన సంస్కృత వ్రాతప్రతులు కనిపించాయి. కాని, ఈ సోవియెట్ రిపబ్లిక్‌లో ప్రాచీన సంస్కృత భాషా చిహ్నాలు ఏవైనా బయల్పడడం ఇదే ప్రథమం.

మైసూరు విద్యామంత్రి శ్రీ శంకర్ గౌడ నవంబర్ 29 వ తేదీన బెల్గాంను సందర్శించినప్పుడు మరాఠీ మాట్లాడే ప్రాంతాలను మహారాష్ట్రలో విలీనం చేయాలని కోరుతూ మహారాష్ట్ర ఏకీకరణ సమితి వలంటీర్లు దాదాపు ఇరవైమంది వల్లబెండాల ప్రదర్శనం జరిపారు.

కోస్తా జిల్లాలలో 7,500 బావుల త్రవ్వకానికి అవకాశం

హైదరాబాద్, డిసెంబర్ 1—

గత వారాంతంలో ఇక్కడకు వచ్చిన ప్రపంచం బ్యాంకి బృందం వారితో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు 60 కోట్ల వ్యయం కాగల రెండు భారీ వ్యవసాయాభివృద్ధి పథకాలను గురించి చర్చలు జరిపారు

ఆంధ్ర ప్రాంతంలోని కోస్తా జిల్లాలలో 7500 గొట్టపు బావుల త్రవ్వకం జరిపే ఒక పథకాన్ని, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు ప్రాంతీయ అభివృద్ధి పథకాన్ని ప్రపంచం బ్యాంకి బృందానికి సమర్పించినట్టు రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ టి.వి. రెడ్డి యు.ఎస్.ఐ. విలేకరితో చెప్పారు.

ఒకొక్క పథకానికి 30 కోట్ల వ్యయం కాగలదట.

దేశంలో వ్యవసాయాభివృద్ధి నిమిత్తం కృషిచేస్తున్న వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ ద్వారా తన సహాయాన్ని అందించాలని ప్రపంచం బ్యాంకి ప్రతిపాదించింది.

శ్రీ సేనా నాయకే భోపాల్ ఆగమనం

విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం

భోపాల్, డిసెంబర్ 1— సింహళ ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకే నేటి ఉదయం ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనకు బ్రహ్మాండమైన స్వాగతం లభించింది.

విమానాశ్రయం వద్ద మధ్యప్రదేశ్ గవర్నరు శ్రీ కె. సి. రెడ్డి ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ సింగ్ ఆయనకు పుష్పమాలలు వేశారు.

విమానాశ్రయంవద్ద అయిదుమైళ్ళ దారి పొడవునా వేలాది ప్రజలు గుమిగూడి ఆయనకు స్వాగతం చెప్పారు.

ఆయనతోపాటు 26 సభ్యులు కూడా సర్యజనలో వున్నారు.

ఈ రోజు ఆయన సాంచి సందర్శించారు.

ప్రధాని ప్రభృతుల వీడ్కోలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— సింహళ ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకే ఇక్కడ నుంచి భోపాల్‌కు బయలుదేరి వెళ్ళారు. అక్కడ నుంచి ఆయన సాంచీ వెడతారు.

పాలం విమానాశ్రయం వద్ద ఆయనకు ఘనమైన వీడ్కోలు ఇవ్వబడింది శ్రీమతి ఇందిరా గాంధి ఆమె మంత్రి వర్గ సహచరులు విమానాశ్రయం వద్ద హాజరయారు.

లోకంతీరు



"ఇంతసేపూ నా బొమ్మల గురించి చెప్పి మిమ్మల్ని బోర్ చేసినట్టున్నాను కానీవు మీ సంగతి మాట్లాడదాం. నా బొమ్మలపై మీ అభిప్రాయం ఏమిటి?"

చెరకు ధర టన్నుకు రు 95

కేంద్రం నిర్ణయించే సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 1 — చెరకు కనీసధర టన్నుకు 95 రూపాయలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, ప్రైవేటు రంగంలోని మిల్లులకు ఆ ధరకు చెరకు కొనుగోలు చేయవలసిందిగా కోరవచ్చునని తెలుస్తున్నది.

కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ రేపు పంచదార మిల్లు యజమానులతో సంప్రతింపులు జరుపుతారు.

కారు పందెంలో మైఖేల్ టేలర్ విజయం

బొంబాయి, డిసెంబరు 1— బ్రిటన్‌కు చెందిన మైఖేల్ టేలర్ లండన్ - సిడ్నీ మారథాన్ కారు పందెంలో మొదటివాడుగా గెలుపొందాడు.

సోవియెట్ యూనియన్ సందర్శనకు తనకు వచ్చిన ఆహ్వానాన్ని మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కరుణానిధి అంగీకరించారు.

పెట్రోల్‌పై పన్ను హెచ్చించే ప్రతిపాదన

అదనంగా నూటికి నాలుగు వంతులు విధించే అవకాశం వున్నట్టు కేంద్రమంత్రి వెల్లడి

డీసెల్‌ఆయిల్‌పై సుంకం పెంపుదల: విశాఖలో మోటారు ఆపరేటర్ల సభకు శ్రీ వి. కె. ఆర్. వి. రావు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్నం, డిసెంబరు 1—

పెట్రోలుపై ప్రస్తుతంవున్న ఆరు శాతం పన్నును పది శాతానికి పెంచాలని, డీసెల్ నూనెపై పది శాతం విధించాలని ప్రభుత్వం తలుస్తున్నట్టు కేంద్ర రవాణా, షిప్పింగ్ శాఖ మంత్రి డాక్టర్ వి. కె. ఆర్. వి రావు నేడిక్కడ చెప్పారు

ఆంధ్రప్రదేశ్ మోటారు రవాణా యజమానుల పదిహేనవ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

ఈ పెంపుదల మూలంగా సంవత్సరానికి 20 కోట్ల రూపాయలు అదనంగా ఆదాయం వస్తుందని ఆయన తెలియజేశారు. ఈ మొత్తాన్ని జాతీయ రహదారుల నిర్మాణానికి, నిర్వహణకు ఉపయోగించడం జరుగుతుందనికూడా ఆయన చెప్పారు. ప్రస్తుతం పెట్రోలుపై వసూలుచేస్తున్న ఆరు శాతం పన్నులోను 60 శాతం కేంద్ర రోడ్ ఫండు క్రింద ఉపకట్టబడుతున్నదని, అందులో 80 శాతం రాష్ట్రాలకు పంచిపెట్టబడుతున్నదని, మిగిలిన 20 శాతం కేంద్ర రిజర్వుఫండుకు పోతుందని, దానిని తిరిగి రాష్ట్రాలకు పంచిపెట్టబడుతున్నదని శ్రీ రావు వివరించారు.

ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో ఈమహాసభ జరిగింది.

రిజర్వుఫండు ప్రస్తుతం నాలుగు కోట్ల రూపాయలు మాత్రమే ఉందని ఇప్పుడు తలపెట్టిన పన్నుల పెంపకం మూలంగా ఆ రిజర్వుఫండు నిల్వ బాగా పెరుగుతుందని ఆయన చెప్పారు.

రోడ్డురవాణా జాతీయకరణ సమస్య

రోడ్డు రవాణాను జాతీయం చేయడానికి సూత్రప్రాయంగా అన్ని రాష్ట్రాలు అంగీకరించినాయని, అయినప్పటికీ, ప్రస్తుతానికి రోడ్డురవాణాను జాతీయం చేయడం జరగదని, నష్టపరిహారం చెల్లించడానికి రాష్ట్రాల వద్ద ధనం లేదని కూడా మంత్రి తెలియజేశారు. అందువలన వాల్గవ ప్రణాళిక అయిపోయిన తరువాత కూడా రోడ్డు రవాణాలో ప్రధానభాగం ప్రైవేటు రంగంలోనే ఉంటుందని డాక్టర్ రావు చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రసంగం

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ, విద్యుత్కాలానికి కాంట్రాక్టు పద్ధతిపై గ్రామీణప్రాంత రోడ్లను ప్రైవేట్ పార్టీలకు యివ్వడానికి ప్రభుత్వం సిద్ధంగావుందని చెప్పారు. అందుమూలంగా ప్రైవేటు పార్టీలు రోడ్లువేసుకొని రవాణా సర్వీసులను ప్రత్యేకంగా నడుపుకోడానికి వీలుకలుగుతుందని, రాష్ట్రంలోని ప్రముఖ మోటారు యజమానులు ఈ పథకాన్ని అమలుజరపడానికి ముందుకు వస్తారని ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

జాతీయ రహదారుల నిర్వహణకు కేంద్రం రాష్ట్రాలకు యిస్తున్న మొత్తాలు సరిపోవని, అవి లోగడ నిర్ణయించినవని, ఆ తరువాత ధరలు పెరిగాయని, ఈ విషయాలను పరిశీలించడానికి సాంకేతిక కమిటీని నియమించామని కేంద్ర మంత్రి చెప్పారు.

జాతీయ రహదారుల నిర్వహణకు రాష్ట్రాలకు యిచ్చే గ్రాంటు ఎక్కువచేసే ప్రతిపాదన వుందని తెలియజేసినందుకు ముఖ్యమంత్రి అభినందించారు.

డాక్టరు రావు మాట్లాడుతూ, రాష్ట్ర మోటార్ కాంగ్రెస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తన ప్రసంగంలో చెప్పిన అంశాలను ప్రస్తావించి, రైల్వే రోడ్డు రవాణాలను, సమర్థవంతంగాచే పనియ

విద్యార్థుల కోర్కెలకు అయూబ్ సమ్మతి

కొన్ని సదుపాయాలను కల్పించనున్నట్టు రేడియో ప్రసంగంలో పాక్ అధ్యక్షుని ప్రకటన

ప్రభుత్వాన్ని మార్చాలన్న రాజకీయ ప్రత్యర్థులపై విమర్శ

కరాచీ, డిసెంబర్ 1—

పాకిస్తాన్‌లో ప్రస్తుతం ఆందోళన జరుపుతున్న విద్యార్థులను సంతృప్తిపరచడానికి కొన్ని సదుపాయాలను కల్పించనున్నట్టు నేడు ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ ప్రకటిస్తూ, ప్రభుత్వ వ్యవస్థను మార్చాలని కోరుతున్న రాజకీయ ప్రత్యర్థులను విమర్శించారు

పెద్దఎత్తున జరిగిన ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపట్ల ప్రభుత్వ వైఖరి గురించి లోలిపారిగా బహిరంగ ప్రకటన చేస్తూ, విద్యార్థుల కోర్కెలలో కొన్నింటిని నెరవేర్చడానికి చర్యలను తీసికొనగలమని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ వాగ్దానంచేశారు

పట్టభద్రుల డిగ్రీలను తొలగిస్తున్న శాసనాన్ని రద్దుచేయగలమని ఆయన ప్రకటించారు.

తమ రాజకీయ ప్రేరణను ఈ శాసనం నిర్మూలిస్తున్నదని విద్యార్థులు విమర్శించారు.

సెకండ్ క్లాస్ డిగ్రీలో ఉత్తీర్ణులు కావడానికి పొందవలసిన మార్కులు కనీస పరిమితిని తగ్గించాలన్న విద్యార్థుల కోర్కెను కూడా ఆమోదించినట్టు ప్రెసిడెంట్ అయూబ్ ప్రకటించారు.

దేశంలో అశాంతి చెలరేగి ఒక నెల రోజులు గడచి తనపై హత్యా ప్రయత్నం జరిగిన తర్వాత రెండు వారాలకు రేడియోలో ప్రసంగించిన ప్రెసిడెంట్ అయూబ్ పదేళ్ళ క్రితం రక్తపాతం లేకుండా జరిగిన విప్లవం ద్వారా అధికారాన్ని హస్తగతం చేసికొన్న తన ప్రభుత్వాన్ని సమర్థించారు.

మాజీ విదేశాంగ మంత్రి జె. ఎ. భుట్టో అరెస్టువల్ల విరసనగా రావల్పిండిలో ప్రదర్శన జరిపిన విద్యార్థులపై పోలీసులు కాల్పులు జరపడంతో క్రిందటి నెలలో పాకిస్తాన్ అంతటా అల్లరులు చెలరేగాయి. హింసాయుత పోరాటపు భుట్టో ప్రోత్సహిస్తున్నట్టు పాకిస్తాన్ ప్రభుత్వం ఆరోపించింది.

నైనిటాల్ పి.యస్.పి నాయకుని హత్య

దర్యాప్తుకు ముగ్గురు పార్టీ నాయకుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— నైనిటాల్ జిల్లా ప్రజాసోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జగన్నాథ మిశ్రా హత్య విషయంలో దర్యాప్తు జరిపించాలని కోరుతూ ముగ్గురు పి.యస్.పి. నాయకులు ఉత్తరప్రదేశ్ గవర్నర్‌ను కోరుతూ సంయుక్తంగా ఒక తంతి పంపారు.

మొత్తం రాష్ట్రంలోను, ముఖ్యంగా ఆ ప్రాంతంలోను జీలిస్తున్న శాంతిభద్రతలపైన తీవ్రమైన ఆందోళనను ఆ తంతి కలుపెలిబుచ్చారు.

రాజ్యసభలో పి. ఎస్. పి. నాయకులు శ్రీ ఎమ్. గోవిందరెడ్డి లోకసభలో డిప్యూటీ నాయకులు నాథ్‌పాయ్, శ్రీ సురేంద్ర మోహన్ కలసి ఆ తంతిని పంపారు.

ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా భౌగోళికస్థితి

తీర్చిదిద్దడంలో ఇండియా చేస్తున్న కృషి గురించి శ్రీమతి ఇందిరా గాంధి వివరణ

అంతర్జాతీయ భౌగోళికశాస్త్రవేత్తల మహాసభకు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—

మహాసభల నిమిత్తం ఇక్కడకు వచ్చిన వివిధదేశాల భౌగోళిక శాస్త్రవేత్తల నుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి, దేశం ప్రస్తుత భౌగోళిక స్థితిని ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా తీర్చిదిద్దడానికి ఇండియా ఏ విధంగా ప్రయత్నిస్తున్నదీ వివరించి చెప్పారు

"ఋతువవనాలపై ఆధారపడి వుండే వర్షతికి వ్యస్థి చెప్పి, వర్షా కాలంలో పడే వరదల నీరును నిలవ చేయడానికి వీలుగా నదులపై భారీ ప్రాజెక్టులను నిర్మించడం జరుగుతున్నది. నదులలో నీ జలాలను అన్నిటిని కొండలలో నుంచి త్రవ్విన సొరంగాలద్వారా పంటల నిమిత్తం కాలవలకు మళ్ళించడం విశ్వాసంగా సాగుతున్నది. ప్రస్తుతం దేశంలో రెండు "నీటి బ్యాంకులను" హిమాలయాల హిమసమూహం నుంచి నీటిని భూగర్భ జల సంపదలను బయటకు కొనివచ్చేకార్యక్రమాలను ప్రారంభించాము దేశజనాభాలో 75 శాతం వున్న రైతుల సౌకర్యార్థం వాతావరణాన్ని ఉపగ్రహాల ద్వారా కేంద్రీకరించ జేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నాము' అని ఆమె వివరించారు.

వంద సంవత్సరాల కాలంలో మొట్టమొదటిసారిగా ఆసియాలో జరుగుతున్న అంతర్జాతీయ భౌగోళిక శాస్త్రవేత్తల మహాసభలకు ఆమె ప్రారంభోత్సవంచేస్తూ ఇండియాచేస్తున్న కృషి ఒక్క రైతులకు మాత్రమే కాదు పరిశ్రమలకు, ప్రణాళికా వేత్తలు, అందరికి సంబంధించినదని అన్నారు.

ప్రపంచంలో హద్దు తీసుకరావడానికి విజ్ఞానాన్ని ఉపయోగించడంలో ప్రయత్నాలు జరుగుతున్న ఇతర ప్రత్యేక నిపుణులతో పాటు భౌగోళిక శాస్త్రవేత్తలు కూడా ఒక ప్రత్యేక నిపుణులుగా తాను గుర్తిస్తానని, రాజకీయవేత్తగా తాను కూడా వారితో సౌభ్రాతృత్వాన్ని పెంచుకొనగలనని ఆమె అన్నారు.

ప్రపంచంలోని ప్రకృతి సంపదలను అన్వేషించే సందర్భంలో మనిషిలోని సహజ శక్తులను మరచిపోరాదని ఆమె అన్నారు.

"తనని తాను తెలుసుకోగలిగిన నాడు ఉత్తమమైన మనిషి శాస్త్ర విజ్ఞానానికి చెలుకున్నాయి మనిషి శాస్త్ర విజ్ఞానానికి పరికరంగా మారకూడదు. శాస్త్రవిజ్ఞానాన్ని తన అవసరాలకోసం వాడుకొనగలగాలి" అని ఆమె అన్నారు.

ప్రపంచాన్ని వినాశం వైపునుంచి ప్రశాంతంగా, సామరస్య భావంతో మనగలిగిన లక్ష్యాల వైపు నడిపించడానికి శాస్త్రవేత్తలు రాజకీయ నాయకులు కృషి చేయాలని ఆమె సూచించారు.

75 దేశాల నుంచి వచ్చిన 13 వందల మంది శాస్త్రవేత్తలకు ఆమె స్వాగతం పలుకుతూ తమ చుట్టూ వున్న పరిస్థితులను మార్చడానికి ప్రయత్నం చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు.

భౌగోళిక శాస్త్రం గురించి ప్రస్తావించి శ్రీమతి గాంధి మనిషిమాదిరిగా ఇది కూడా పురాతన మైనది మానవ సమాజం పెరుగుదలతోపాటు ఇదీ పెరుగుతూ వచ్చిందని పేర్కొన్నారు.

ఈనాడు అతిప్రస్తుతమైన కార్యకలాపాలలో భౌగోళిక శాస్త్రవేత్త కూడా ఒక భాగమై పోయినాడని ఆమె అన్నారు.

మానవుడు చంద్రమండలం చేరడానికి ప్రయత్నాలు కొనసాగిందడంతో భౌగోళిక శాస్త్రంలో నూతనాధ్యాయం ప్రారంభం కాబోతున్నదని ఆమె వర్ణించారు.

ప్రొఫెసర్ ఎస్.పి. చటర్జీ అధ్యక్షోపన్యాసంచేస్తూ, ఇండియా ప్రణాళికా కార్యక్రమంలో భౌగోళిక శాస్త్రవేత్తలు జాతీయ అట్లాస్ సంస్థ ద్వారా గణనీయమైన కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సంస్థ 1957లో సంపూర్ణ జాతీయ అట్లాస్‌ను తయారు చేయడంతోపాటు థెమాటిక్ మ్యాపులను పరిణిగా తయారుచేసిందని పేర్కొన్నారు.

ప్రపంచంలోని పలుదేశాలలో వరదలు, దుర్భిక్షంవంటి సమస్యల పరిష్కారానికి భౌగోళిక విజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నారని శ్రీ చటర్జీ అన్నారు.

అంతకుముందు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ టి. ఆర్. శేషాద్రి స్వాగతోపన్యాసమిస్తూ శాస్త్ర విజ్ఞానంలో అంతర్జాతీయ సంబంధాలను పెంపొందించవలసిన అవసరం గురించి వివరించారు.

భౌగోళిక శాస్త్రం అమిత ప్రయోజనవంతమైనది ప్రొఫెసర్ శేషాద్రి అన్నారు.

సభలు డిసెంబర్ ఎనిమిది వరకు జరుగుతాయి.

తిరుపతి వద్ద విమానాశ్రయం

త్వరగా నిర్మించాలని కేంద్ర మంత్రికి శ్రీ వి. బి. రాజు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— తిరుపతి వద్ద నూతన విమానాశ్రయ నిర్మాణం త్వరగా చేపట్టాలని రాష్ట్ర రెవిన్యూ పౌర సరఫరాల మంత్రి శ్రీ వి. బి. రాజు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రికి విజ్ఞప్తిచేశారు.

రాష్ట్రంలోని విమాన సర్వీసుల విస్తరణ గురించి డాక్టర్ కరణ్‌సింగ్‌తో చర్చలు జరిపిన శ్రీ వి. బి. రాజు హైదరాబాద్, విశాఖపట్టణం, విజయవాడల మధ్య వారానికి అయిదు రోజులుకాక ప్రతిరోజు విమాన సర్వీసు ఏర్పాటుచేయాలని కోరారు.

నాగర్‌కోయిల్ ఉపఎన్నిక:

పోటీ చేయడానికి కామరాజ్ నిర్ణయం

నాగర్ కోయిల్, డిసెంబర్ 1—

మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె కామరాజ్ జనవరి తొమ్మిదవ తేదీన జరగనున్న నాగర్ కోయిల్ పార్లమెంటరీ ఉప ఎన్నికలో పోటీ చేయడానికి నిశ్చయించుకున్నట్టు నిన్న రాత్రి ప్రకటించారు.

తాను డిసెంబర్ 8వ తేదీన తిరిగి నాగర్ కోయిల్ వెళ్ళి, ఎన్నిక అయ్యేవరకు అక్కడ వుండగలనని శ్రీ కామరాజ్ చెప్పారు.

కన్యాకుమారిజిల్లా ప్రజలకోరిక మన్నించి పోటీ చేయడానికి అంగీకరించినట్టు శ్రీ కామరాజ్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆయన తన నిర్ణయాన్ని ఇక్కడకు సమీపంలోని కరుంగల్‌లో జరిగిన బహిరంగసభలో తెలియజేశారు.

శ్రీ కామరాజ్‌కు ప్రత్యర్థులుగా స్వతంత్ర పార్టీ, వామపక్ష కమ్యూనిస్టులు పోటీ చేస్తున్నారు.

శ్రీ వి. రామకృష్ణ

1896—1968

ఒక్కసారిగా ఎగరలేదు ఆయన కీర్తి శిఖరానికి:
అందుకున్నారు అంధకారంలో అడుగడుగూ ఎగబ్రాకి.

అనవరత క్రియాశీలి; తాను కన్న ప్రతి కలా నిజంచేసుకున్న ధీశాలి ఆయన జీవితాశయం ఒకటే: యంత్రనిర్మాణ పరిశ్రమలో మన జాతి స్వయంపోషకం కావాలి అది లేనిదే ఏ దేశానికి ప్రగతి లేదు

ఆయన జీవిత సూత్రం ఒకటే: కష్టించి పనిచెయ్యడం; ఇంకా, ఇంకా, ఇంకా శ్రమించడం

ఆయన కార్యదక్షత ఏకరంగ పరిమితం కాదు; బహుముఖంగా అది భాసించింది. పంచదార, సిమెంటు, భారీ యంత్రాలు, ఫెర్రోమాంగనీసు, ఇంకా ఎన్నో.

ఆత్మ విశ్వాసం అణువణువునా తొణికిసలాడే మనీషి నిశ్చల దూరదృష్టితో భవిష్యత్తుకు బంగారుబాట తీర్చిదిద్దారు, మనం ముందుకు సాగడానికి

అదృశ్యమైంది ఆయన భౌతికకాయం మాత్రమే. తన ఆదర్శాల రూపంలో మనల్ని ముందుకు నడిపిస్తూనే వుంటారు ధ్రువతారలా.

కె. సి. పి. లిమిటెడ్,
జయపూర్ షుగర్ కంపెనీ లిమిటెడ్,
ఆంధ్ర సిమెంటు కంపెనీ లిమిటెడ్,
అయింకో — కె. సి. పి. లిమిటెడ్,
కృష్ణా ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగి వర్గంచే ప్రకటితం.

1968 డిసెంబర్ 2 సోమవారం
శ్రీ కీలకనామ సంవత్సర
మార్గశిర శుద్ధ త్రయోదశి
త్రయోదశి రా॥ 11 43 భరణి పూర్తి
వర్జ్యం: ప॥ 2 36 నుంచి 4 23 వరకు

1968 డిసెంబర్ 3 మంగళవారం
శ్రీ కీలకనామ సంవత్సర
మార్గశిర శుద్ధ చతుర్దశి
చతుర్దశి: రా॥ 2 09 భరణి: ఉ॥ 6 38
వర్జ్యం: రా॥ 3 04 నుంచి 3 52 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

రేవుల అభివృద్ధి

ఆంధ్రప్రదేశ్‌కు సుదీర్ఘమైన సముద్ర తీరం వున్నది ఆతీరం వెంబడి సాగర వాణిజ్యానికి ఉపయోగపడే రేవులు ఎన్నో ఉన్నాయి

ఈ రేవుల నుంచి ఒకనాడు మన నౌకలు ఖండ ఖండాంతరాలకు మన వాణిజ్య వస్తువులను తీసుకుపోయేవి పర దేశాల నుంచి వాణిజ్య వస్తువులను తీసుకు వచ్చేవి మూడు పువ్వులు, ఆరు కాయలుగా ఆనాడు మన విదేశ వాణిజ్యం వర్ధిల్లింది

మన నౌకలు కేవలం వాణిజ్య నౌకలే కాదు అవి భారతీయ — ప్రత్యేకించి ఆంధ్ర — సంస్కృతి వాహకాలు కూడా మన మతాన్ని, సంస్కృతిని కళలను ఆచార వ్యవహారాలను విదేశాలకు తీసుకుపోతూ వుండేవి ఆగ్నేయ ఆసియాలోని పెక్కు దేశాలలో ఒకనాటి ఆంధ్ర సంస్కృతి ప్రభావం ఈ నాటికీ ఛాయా మాత్రంగా నైనా కానరావడానికి ఇదే కారణం.

కాలక్రమాన సాగర మార్గాన విదేశాలతో మన సంబంధ బాంధవ్యాలు సన్నగిలిపోయాయి. సముద్ర యానమే నిషిద్ధమైపోగా సముద్ర వాణిజ్య సంబంధాలకు అవకాశమెక్కడ? ఇది ఆంధ్ర ప్రాంతానికే పరిమితమైన నిష్ఠుర సత్యంకాదు. మొత్తం భారత దేశానికే విస్తరించిన దౌర్భాగ్య పరిణామం.

బ్రిటిష్ పరిపాలన ప్రారంభమైన తర్వాత సముద్రయానంపై మూఢ నిషేధం తొలగిపోయింది. అయినా మిగిలిన ప్రపంచ దేశాలు నౌకాయానంలో ఎంతో అభివృద్ధిని సాధించగా మనదేశం దానితోపాటు మన ప్రాంతం వెనుకనే వుండిపోయాయి.

స్వాతంత్ర్య సిద్ధి తర్వాత మన నౌకా వాణిజ్య చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమైంది. మన రేవులను అభివృద్ధి చేయడానికి, మన నౌకలను మనమే నిర్మించుకొనడానికి, మన నౌకా వాణిజ్యాన్ని విస్తరించడానికి కృషి ప్రారంభమైంది,

ఈ కృషిపట్ల మిగిలిన సముద్ర తీర రాష్ట్రాలు ఎంతో ఆసక్తి చూపుతుండగా ఆంధ్ర ప్రదేశ్ మాత్రం అలక్ష్యాన్నే కనపరుస్తున్నది. ఒక్క విశాఖపట్టణం తప్పితే మనకు చెప్పుకోదగిన మరొక రేవు అభివృద్ధి కాలేదు. కాకినాడ, బందరు మొదలైన రేవులు కాదగినంతగా అభివృద్ధి కాకపోగా నానాటికి దిగజారుతున్నవి.

మన రాష్ట్ర ప్రభుత్వానికే మన రేవుల పట్ల శ్రద్ధ లేకపోతే కేంద్ర ప్రభుత్వానికి వుండగలదని ఆశించడం కష్టం కాదా? చిన్నరేవుల బాధ్యత మీదంటే మీదని వాదులాడడంతోనే కాలహరణం జరుగుతున్నది. ఈ రేవులపై కేటాయించిన ధనమైనా పూర్తిగా వినియోగించుకోలేని అశ్రద్ధను రాష్ట్ర ప్రభుత్వం కనపరుస్తున్నది.

విశాఖపట్టణం వద్ద ఔటర్ హార్బర్ నిర్మాణం పూర్తి అయితే దేశంలోకెల్లా అది లోతైన రేవు కాగలదని మొన్న ఆ రేవును దర్శించిన కేంద్ర మంత్రి డాక్టరు వి కె ఆర్. వి. రావు అన్నారు. ప్రస్తుతం 85 లక్షల టన్నుల రవాణాకు సరిపడిన మేరకు వృద్ధిచెందిన విశాఖరేవు 1975–76నాటికి 210 లక్షల టన్నుల మేరకు విస్తరించనున్నది మంచిదే

కాని, సుదీర్ఘమైన కోస్తా, అపారమైన వ్యవసాయోత్పత్తులు, ఇతరమైన ముడిసరుకులు కలిగిన ఆంధ్రప్రదేశ్‌కు ఒక్క విశాఖ రేవు చాలదు మద్రాసు, విశాఖల మధ్య మరి రెండు మూడు రేవులైనా పెద్ద తరహావి అభివృద్ధి కావాలి ముందుగా కాకినాడ, బందరు రేవుల పునరుద్ధరణ, విస్తరణ జరగాలి కొద్దిపాటి ఖర్చుతోనే ఈ పని జరగడానికి వీలుండగా దాన్ని నిర్లక్ష్యం చేయడంకంటె అనుచితం మరొకటిలేదు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కూడా సమన్విత సమగ్ర దృక్పథంతో సహకరించి పనిచేయడం అవసరం

పాడి పంటలు

రాష్ట్రంలో మెట్ట ప్రాంతాలకు అనువైన కొన్ని రకాలు

ఆంధ్రప్రదేశ్, మైసూర్, మహారాష్ట్ర, మద్రాస్ రాష్ట్రాలలో తగినంత వర్షంలేని భూమి, వికాలంలో వర్షాలులేని భూమి అనేక లక్షల ఎకరాలు వుంది ఈ భూములలో వర్షాధారంతో వండే పంట పగటున హెక్టారుకు 200 నుంచి 500 కిలోగ్రామాలకు మించి వుండదు. ఇటువంటి నేలలలో తేమను ఎక్కువగా పొదుపుచేసినట్లయితే పంటకు ఉపయోగకరంగా వుంటుంది. అయితే, ఈ చర్యలను తీసుకొనిన తరువాత కూడా ఈ ప్రాంతంలో 15 నుంచి 20 శాతం పంటమాత్రమే పెరిగింది. పేంద్రియపుపెరువులను, రసాయనికపు పెరువులను పాడిపంటలను ఎక్కువ చేయుటకు చేసిన ప్రయత్నములు అంతగుంచిఫలితముల నివ్వలేదు, దీనికి ముఖ్యకారణం పొదుపుచేసిన తేమను పంటకు తగిన విధంగా ఉపయోగించుకొనలేకపోవుటయే.

నేలలోని తేమను ఆదనులో గ్రహించే పంటను వేయకపోవు ముఖ్యలోపము, నల్ల నేలలో వేసిన రాబీ పంటలు ముఖ్యంగా నేలలోని తేమపై ఆధారపడి వుంటాయి, డిసెంబరు ఆఖరి వారంలోగాని, జనవరి మొదటి వారంలోగాని నేలలో పగుళ్ళు ఏర్పడి నేల తేమను కోల్పోతుంది. బళ్ళారి ప్రాంతములో సాధారణంగా రైతులు వేసే హెచ్–1జొన్న, దబ్బు–1 రకపు వ్రత్తి ఆలస్యంగా కోతకు వచ్చే రకాలు. ఇవి పూతపూచి, గింజలు, కాయలు ఏర్పడే సమయమునకు నేలలో తేమలేక పంట విపరీతమైన నష్టమునకు లోనౌతుంది. ఈ ప్రాంతంలో తక్కువ వ్యవధిలో కోతకువచ్చే రకములను వేయుటయే సరియైన పరిష్కార మార్గం. దీనికి సి. ఎస్. ఎ.1 రకం సంకరజొన్న అనువైనదని నిర్ణయించబడినది, ఇతర రకాలు హెక్టారుకు 350 కి. గ్రా॥ పంట నియగా ఈ రకం 790 కి. గ్రా॥ పంట నిచ్చింది, సంధ్యాల ప్రాంతంలో రబీపంట కాలంలో వర్షాధారంతో వండించుటకు 16–బిఎస్. రకపు జొన్న ఎంతో అనువైనది. హెక్టారుకు 80 కి.గ్రా॥ వంతున నత్రజనిని ఉపయోగించగా, ఇది పగటున 2,000 కి. గ్రా॥ పంట నిచ్చింది. బళ్ళారి ప్రాంతాన రాబీ పంట కాలంలో వర్షాధారంతో వండించుటకు పి ఆర్ఎస్–72, 74 రకాల వ్రత్తి ఎంతో అనువైనది. బళ్ళారిలోను, సంధ్యాలలోను జరిపిన పరిశోధనల ననుసరించి వ్రత్తి పేనుమంచి ఈ పంటను రక్షించినట్లయితే స్థానిక రకములకంటె 100 నుంచి 200 శాతం ఎక్కువ పంట పండినట్టు తేలింది, వ్రత్తిపేనుకు తట్టుకొనగలిగి శీఘ్రంగా కోతకు వచ్చే పి.ఆర్.హెచ్. 30.2 రకములు దీని కంటె మేలైనవి. ఈ రకములు కోయంబత్తూరు కేంద్రంలో రూపొందింపబడినవి.

తక్కువ వర్షపాతం కలిగిన నల్లనేలలలోపల ఉప్పుపొర ఏర్పడుతుంది. బళ్ళారి ప్రాంతమున నేల పైభాగమునకు 30 సెం.మీ లోతున ఇటువంటి పొర వుంది. ఈ నేలలో జొన్నగాని, వ్రత్తిగాని సరిగా పండదు. ఇటువంటి నేలలో కునుమ పంట నుంచి రాబడి నిచ్చినట్టు తేలింది,

నేలలోని తేమను పీలించివేయుటకు ముందు తయారగు పంటను వేసినప్పుడు దానికి తగిన ఎరువులను కూడా ఉపయోగించి మంచి ఫలితములను పొందవచ్చును. ఏడాదికి సుమారు 20 అం॥ వర్షం కురియు దర్శవరం ప్రాంతంలో హెచ్.బి. రకము జొన్నకు హెక్టారుకు 200 కి॥గ్రా॥ పంటను నత్రజనిని ఉపయోగించగా, 1315 కి.గ్రా పంట నిచ్చింది. అసలు నత్రజనిని ఉపయోగించనప్పుడు హెక్టారుకు 350 కి.గ్రా॥ పంట మాత్రమే పండింది. దీనినిబట్టి గరిష్ట పరిమితిలో తేమను ఉపయోగించుకొను పంటను వేసి, ఎరువుద్వారా ఎక్కువ పంటను పండించవచ్చునని ధర్మవరంలోని చిరుధాన్యముల పరిశోధనా కేంద్రములో నిరూపించబడింది. అదే విధంగా ఎర్రనేలలో తగిన వ్యవధిలో కోతకువచ్చే పంటను ఖరీఫ్ పంటకాలంలో పండించవచ్చును. ఈ బుతువులో వర్షాలు వుండుటచే విత్తనములను చల్లినపుడు సరియైన లేదీని ఎన్నుకొని వర్షముల ద్వారా పంటకు అత్యధికమైన లాభం కలుగునట్టు చూడవచ్చును.

అనంతపురంప్రాంతంలో మేనెలలో వర్షములు కురుస్తాయి. జూన్ నెలలో విత్తనములను చల్లుటకు వేలలో తగినంత తేమ వుంటుంది. కాని, జులై నెలలో పంట వర్షాభావమునకు గురి అవుతుంది. ఆగస్టు నెలలో వర్షములు కురిసిన అంతకు ముందు పంట దెబ్బతినుటచే ఎక్కువ పంటలు పండవు. ఈ ప్రాంతములో ఆగస్టు నుంచి అక్టోబరు వరకు వర్షములు విధిగా కురుస్తాయి, స్థానిక రకములు ఆలస్యంగా కోతకు వచ్చుటచే ఆగస్టులో విత్తనములు చల్లినా లాభం వుండదు. అందుచేత, తక్కువ వ్యవధిలో కోతకువచ్చే ఐ ఎస్. రకము జొన్న, సి. ఎస్. హెచ్–1 రకం. ఆగస్టులో చల్లితొన్న మంచిపంటను పండించవచ్చును.

మన దేశములో వ్యవసాయమునకు అనువైన 75 శాతం భూమిలో వర్షాధారముతో పంటలు పండిస్తున్నారు.

ఇటువంటి నేలలలో ఎక్కువ పంటలను పండించుటకు ఇంతవరకూ చెప్పుకొచగినంతగా ప్రయత్నం జరగలేదు. నేలలో తేమ అత్యధికముగా లభించే సమయంలో పూర్తిగా తయారై కోతకు వచ్చే రకముల ద్వారా ఇది సాధ్యం కాగలదని ఈ పరిశోధనల ద్వారా నిరూపించబడినది. ఈ రకములకు రసాయనికపు పెరువులను కూడా ఉపయోగించి ఎక్కువ పంటలను పండించవచ్చు.

[ఐ. సి. ఎ. ఆర్.]

వ్యవసాయరంగంలో ముందంజవేసి సంకరజాతి జొన్న సాగుచేస్తున్న కొత్తగూడెం సమితి జూలూరుపాడు గ్రామ యువకమండలి సభ్యుల ఆదర్శకృషి

పశ్చిమ బెంగాల్ వధ్యంతర ఎన్నికలు

105 స్థానాలకు పోటీచేస్తామని లోకదళ్ అధ్యక్షులు శ్రీ కబీర్ వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 30— పశ్చిమ బెంగాల్‌లో జరగబోయే మధ్యంతరం ఎన్నికలలో తమ పార్టీ 105 మంది అభ్యర్థుల వరకు నిలబెట్టవచ్చునని లోకదళ్ పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ మొన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ చెప్పారు.

తమ పార్టీ 70 స్థానాల వరకు గెలుచుకొనగలదని ఆయన చెప్పారు.

కాంగ్రెసేతర పార్టీల మిశ్రమ మంత్రి వర్గంలో దళ్ చేరుతుందా? అని అడిగిన ప్రశ్నకు, దౌర్జన్యాన్ని విరసించి, దౌర్జన్యానికి పూనుకోవడం, ప్రచారం చేయడం నేరంగా పరిగణించే పరతులపై యితర పార్టీలతో కలుస్తామని ఆయన చెప్పారు.

సత్యాగ్రహం లేక సహాయనిరాకరణ పద్ధతిలో ఆందోళన జరపడం తమ పార్టీ అంగీకరించదన్నారు. ప్రభుత్వాన్ని మార్చాలనుకుంటే ఓటింగుద్వారా మార్చే స్వేచ్ఛ ప్రజలకుందని శ్రీ కబీర్ తెలియజేశారు.

తమ పార్టీ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ కార్యక్రమానికి ప్రత్యామ్నాయమైందని ఆయన వివరించారు.

నేలలో తేమను పొదుపుచేసి పంటలు పండించే పద్ధతి

రైతులకు సాధ్యమైనంత ఎక్కువగా నీటి పొదుపుకు సంబంధించిన వసతులను కలిగించుటకు అనేక కార్యక్రమాలు కొనసాగుతున్నా, అనేక రాష్ట్రములలో రైతులు తమ పంటలను వండించుటకు వర్షంపైననే ఆధారపడవలసి వస్తోంది. అయితే, సరియైన వర్షాలు లేకపోవుట, వర్షమునకు, వర్షమునకు మధ్య ఎంతో వ్యవధి వుండుట, వేడిగాలులు, గాలిలో తేమ తక్కువగా వుండుట, ఎక్కువ ఉష్ణోగ్రత మొదలైన అనేక కారణాలవలన వర్షాధారంతో వండించే పంటలు బాగా దెబ్బతింటున్నాయి. పాలుపరి వర్షపాతం 75 సెం॥ మీ॥ కు తక్కువ, 75–125 సెం॥ మీ॥ మధ్య వుండేట్లు పంటలకు మరింత నష్టము కలుగుతోంది.

శాస్త్రీయ పద్ధతులలో తేమను పొదుపుచేసి, సరియైన సాగు పద్ధతులను అవలంబించి, తగినంత వర్షపాతం లేని ప్రదేశాలలో కూడా మంచి పంటలను పండించవచ్చునని ఇటీవలి పరిశీలనలద్వారా నిరూపించబడింది.

వర్షము కురిసినప్పుడు కొంతనీరు నేలకు చేరకుండానే గాలిలో ఆవిరై పోతుంది, కొంతనీరు మొక్కలచే అడ్డగింపబడి, కొంత ఆవిరి రూపముగామారి, కొంతనేలకు చేరుకొంటుంది. నేలకు చేరిననీటిలో కొంత బయటికి ప్రవహించి పోతుంది కొంత నేల నుంచి ఆవిరై పోతుంది. కొంత మొక్కల ఆకుల ద్వారా ఆవిరై పోతుంది. కొంత మురుగునీటిగా ప్రవహించిపోతుంది.

సాధారణంగా రైతు నేలమీద పడిన నీటిని సాధ్యమైనంత ఎక్కువగా పొదుపుచేసి పంటలకు ఉపయోగించుటకు ప్రయత్నిస్తాడు.

నేల పైభాగము నుంచి నీరు వేగంగా ప్రవహించిపోవునప్పుడు దానితోపాటు పారవంతమైన పొరకూడా కొట్టుకొని పోతుంది. దీనివిరైతు అరికట్టలేకపోయినట్టయితే విపరీతమైన నష్టమునకు గురికావలసి వస్తుంది. పూనా జిల్లాలో జరిపిన పరిశీలనల ద్వారా కాంటూరు పద్ధతిన గట్లువేసి, వ్యవసాయము చేయుట వలన లోతులేని నేలలలో హెక్టారుకు 55 టన్నుల వంతున, ఒక మోస్తరు లోతు నేలలలో 123 టన్నుల వంతునమన్ను కొట్టుకొని పోకుండా అరికట్ట గలిగాడు. ఇంతేకాక, ఈ పద్ధతి వలన నూతులలోని నీటిమట్టం కూడా పెరిగింది.

చెట్టనేలలలోను, ఒకమోస్తరు చెట్టనేలలోను కాంటూరు పద్ధతి వ్యవసాయమును అవలంబించి గట్లను వేయుట, ఏటవాలుగా వుండే చోట్ల దాళ్ళు ఏర్పాటు చేసి పంటలను పండించుటవలన భూమిలో భూమి లోపలి భాగమునకు నీరు ప్రవేశించి ఎక్కువ తేమను నిలువచేయుటకు వీలవుతుంది. ఈ పద్ధతివలన హెక్టారుకు 5.1 సెం॥మీ వర్షపునీరు, 30టన్నుల సారవంతమైన మన్ను పొదుపు చేయబడినట్టు మహారాష్ట్రలోని మంత్రిశాఖ జరిపిన పరిశీలనల ద్వారా నిరూపించబడింది.

అదే విధంగా ఉత్తర ప్రదేశ్‌లో ఒక మోస్తరు చెట్టగా వుండే వండలి నేలలో గట్లను వేయుట, నేలను సమతలంగా వుండునట్టు చేయుట వలన 35 శాతం నుంచి 98 శాతం వరకు అధికంగా పంట పండించగలిగాడు.

పై పద్ధతులలో నేలలో తేమను పొదుపు చేయుటయేగాక వర్షాభావమునకు తట్టుకొనగలిగి, శీఘ్రంగా కోతకువచ్చే విత్తనాలను ఎన్నుకొనుట, మొక్కకు మొక్కకు మధ్య తగిన స్థలం వుంచుట, తగినన్ని విత్తనాలను మాత్రమే చల్లుట, ఏడాదికి 75 నుంచి 125 సెం॥ మీ వర్షంకురిసే ప్రాంతములలో తగిన పద్ధతిలో రసాయనికపు పెరువులను వాడుటద్వారా కూడా అధికమైన పంటలను సాధించగలిగారు.

ఏడాదికి 50 నుంచి 75 సెం॥ మీ వర్షపాతంగల పశ్చిమోత్తర ప్రాంతంలోవర్షపు నీటిని నిలువచేసి జొన్న, గోధుమ, బార్లీ పంటలకు తగు విధంగా ఎరువులను వేసి ఎక్కువ పంటను పండించగలిగారు. గుజరాత్ రాష్ట్రంలో ఏడాదికి 75 నుంచి 125 సెం॥మీ॥ వర్షంవుండే బరోడా, కైరా జిల్లాలలో కాంటూరు పద్ధతిని గట్లువేసి. ముందుగా వచ్చిరొట్ట ఎరువుచేసి జనుమును వండించి, దానిని నేలలో పడదున్ని మేలిరకపు పొగాకును పండించగలుగుతున్నారు.

[ఐ. సి. ఎ. ఆర్.]

మీ పొలం మట్టి ఎట్టిది?

ఇటీవల కేరళ రాజధాని అయిన తిరువేంద్రంలో ఒక ప్రదర్శనలో వ్యవసాయ శాఖవారి విభాగంవుంది. ఆ విభాగంలోని మీ పొలం మట్టిని ఇక్కడ పరీక్ష చేయిందండి అన్న బోర్డు అందరినీ ఆకర్షించింది.

ఆ బోర్డు వున్నచోట ఒక లెల్లని "ఏప్రాన్" వేసుకున్న వ్యక్తిరైతుల వద్ద నుంచి వారిపొలాల మట్టిమచ్చులను తీసుకొంటున్నాడు. లోపలివైపు ఇద్దరు పనిచేస్తున్నారు ఒకడు ఏదో సాధనాన్ని గమనిస్తూ రాసుకుంటున్నాడు రెండవ మనిషి "పిపెట్"లో రంగు రంగుల ద్రావకాలు పోసి పరీక్షిస్తున్నాడు. రైతులతో "ఇవాళ ఈ మచ్చు లన్నిటిని పరీక్షిస్తాము. ఫలితాలను మీకు సాయంకాలమే తపాలా ద్వారా పంపిస్తాము"అని చెప్పాడు.

అంత త్వరగా ఫలితాలు తమకు తెలుస్తాయి అనేసరికి రైతులందరికి ఉత్సాహం కలిగింది. ఆ సాయంకాలానికి 200 మట్టి మచ్చుల పరీక్ష ముగిసింది

ఆ ప్రదర్శనలోని ఈ మట్టి పరీక్షా కేంద్రం ద్వారా రైతులకువారి పొలం మట్టి గుణగణాలను తెలుసుకొడానికై వున్న వసతులను ఎత్తి చూపడమే ఆ నిర్వాహకుల ఉద్దేశం, వారి లక్ష్యం నెరవేరింది, ఇప్పుడు కేరళలో ప్రతి ప్రదర్శనలోను మట్టి పరీక్షా కేంద్రాలు తప్పనిసరిగా వుంటున్నాయి.

ఇదేవిధంగా చాలా రాష్ట్రాలు తమతమ రైతులలో "మట్టిపరీక్ష"వల్ల ఆసక్తిని రేకెత్తించడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. మనదేశమంతటా కలిసిఇలాంటి కేంద్రాలు 36 వున్నాయి. ఇవి సాలీనా అయిదు లక్షల మట్టిమచ్చులను పరీక్షిస్తున్నాయి. ఇవిగాక రాష్ట్రాలలో చిన్న చిన్న పరీక్షా కేంద్రాలున్నాయి. కొన్ని ప్రైవేటు కంపెనీలు కూడా ఉచితంగా మట్టిమచ్చులను పరీక్షిస్తున్నాయి.

మట్టిపరీక్ష ప్రాముఖ్యతను రైతాంగానికి నచ్చజెప్పేందుకై కన్నిని సందార మట్టి పరీక్షా కేంద్రాలను కూడా ఏర్పాటుచేయనున్నారు. ఈ పరీక్షాకేంద్రాలు గ్రామగ్రామాలకు వెళ్ళి అక్కడికక్కడ మట్టిని పరీక్షించి, ఫలితాలను తెలుపుతున్నారు.

అంత దిగుబడిని సాధించడానికి అతిచవక మార్గం. పొలం మట్టిని పరీక్షించి, తద్వారా పొలానికిఅవసరమైన ఎరువులను, అవసరమైన మోతాదులలో వేయడం. అసలు పొలానికి ఏయే ఎరువులు, ఎంతెంత కావాలో తెలియక పోవడంవలన రైతులు అవసరమైనదానికన్న ఎక్కువగానో, తక్కువగానో ఎరువులువేస్తారు. ఈ విధంగా ఎక్కువయినా, తక్కువయినా కూడా నష్టమే. పొలం మట్టిని పరీక్షించడంవలన వివిధపైర్లు పెంచడానికి పొలంలోని ప్రతి హెక్టారుకు ఎంతెంత నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు వేయాలో తెలుస్తుంది.

ఈ పరీక్షా కేంద్రాలు–పొలాలకు పేంద్రియపు పెరువులను ఏయే మోతాదులలో వేయాలో కూడా చెబుతాయి. పొలం ఎక్కువ ఆమ్లగుణం కలిగివున్నా, ఎక్కువ క్షార గుణం కలిగివున్నా సరిదిద్దే మార్గాలు కూడా చెబుతాయి.

కాని ఈ మట్టి పరీక్షద్వారా సరయిన ఫలితాలు సాధించాలంటే పొలంలో నుంచి మట్టి మచ్చులను (Soilsamples) జాగ్రత్తగా తీయాలి. పొలం హెచ్చుతగ్గులు, వంపులు, రంగు, నేల స్వభావం, ఏయే పంటలు పండించబడుతున్నాయి–వంటివన్నీ గమనించి తేడాలున్న (పొలంలోని) వివిధభాగాల నుంచి వివిధములయిన మచ్చులను తీయాలి. సాధారణంగా అర కిలో మట్టి అయితే పరీక్షలకు సరిపోతుంది.

ఒక హెక్టారు పొలం నుంచి 10,20 చోట్ల మట్టిని సేకరించాలి. వీటిని కలపాలి. ఈ కలిపిన మట్టిలో ½ కిలోను శుభ్రమైన గుడ్డసంచిలో వేసి కట్టాలి. ఈ సంచికి ఆ రైతుపేరు, చిరునామా వున్న చీటీని కట్టవలెను. ఈ సంచితోపాటు కొన్ని వివరాలు కూడా పంపాలి. ఆ వివరాలను రాయవలసిన పత్రం స్థానికంగా గ్రామసేవక్ వద్ద లభిస్తుంది. ఇలాచేసి, ఆ సంచిని జిల్లా వ్యవసాయాధికారికిగాని లేక తిన్నగా మట్టిపరీక్షా కేంద్రానికిగాని పంపాలి. మామూలుగా రెండు మూడు వారాలలో ఫలితాలు తెలుస్తాయి.

మనందరిని పోషించేది పొలం, ఆ పొలాన్ని మనం సరిగా పోషించాలి. ఇందుకు మట్టి పరీక్ష దోహదం చేస్తుంది.

[ఎఫ్ ఐ యు]

చల్లపల్లి, శివకామిని పంచదార మిల్లులు

నిర్ణయంపట్ల రాష్ట్ర చెరకు ఉత్పత్తి సంఘం హర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 1—ముఖ్యమంత్రి అదేశాను సారం చల్లపల్లి, శివకామిని పుగర్స్ కంపెనీలు 1 68–69 చెరకు సీజనులో టన్నుకు వంద రూపాయలు చొప్పున చెరకు ఉత్పత్తిదారులకు అందజేసే నిర్ణయం వల్ల ప్రతిసంవత్సరం అందజేస్తూ మొత్తం బుదులో సమావేశమైన రాష్ట్ర చెరకు ఉత్పత్తిదారుల కార్యాచరణ సంఘం వెల్లడించింది.

ఆ యా ప్రాంతాల చెరకు ఉత్పత్తిదారులు సరకును రెండు ఫ్యాక్టరీలకు సరఫరా చేయవలసినదిగా వారు కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం అదేశాన్ని మన్నించని ఎనిమిది పందదార ఫ్యాక్టరీల మీద కేంద్రప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని వారు అభ్యర్థించారు.

పందదార ఫ్యాక్టరీలు టన్నుకు వంద రూపాయలు చెల్లించేవరకు అందోళన కొనసాగవలసని తెలియచేశారు.

ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో చెరకు ఉత్పత్తిదారుల ఉద్యమంతో, ఆంధ్ర ఉత్పత్తిదారుల అందోళనలను వుండగలవని తెలియచేస్తూ, పానిపట్టులో జరిగిన అరెస్టులవల్ల విరసన తెలియజేశారు.

సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మల్లెల పద్మనాభరావు అధ్యక్షత వహించారు, కార్యదర్శి శ్రీ ఎం. భావనారి నివేదికను సమర్పించారు.

కృష్ణాజిల్లాలో పశువుల వ్యాధి

విజయవాడ, డిసెంబర్ 1 — కృష్ణాజిల్లాకు చెందిన గుంటుపల్లి, ఇబ్రహీం పట్నం ప్రాంతాలలో పశువులకు పొదుపు వ్యాధి అధికంగా వున్నదని సుమారు 2500 పశువులకు ఆ వ్యాధి సోకిందని, అందుకు తగిన చర్యలు గైకొంటు ఇంజక్షన్‌లు ఇవ్వడం జరిగిందని జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ కె. నారాయణరావు నేడు ఇక్కడ తెలియజేశారు.

అంటువ్యాధి ప్రబలకుండా తగు చర్యలు గైకొనుటకు గాను తమ పశువులను విజయవాడలో పశువుల అనువత్రికి తోడ్కొని రావలసినదిగా కోరారు.

సత్వర చర్యలు గైకొనుటకు ప్రత్యేక నిధ్బందిని పశువుల అనువత్రిలో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలియజేశారు

వ్యాధి అంకురించినప్పుడు పశువులకు ఉదుతంగా జ్వరం వస్తుంది. విపరీతంగా నెత్తురులో కూడా పాంశి వుంటుంది. తద్దీక్యా అనంతరం పశువు మరణించగలదని ఆయన వెల్లడించారు.

జనవాక్యం

విద్యా బోధనలో కోరిలేషన్ పద్ధతి

నేటి విద్యా విధానంలోగల అవకతవకలను తొలగించి ఒక ఏడాదిలో మూడు భాషలు–తెలుగు హిందీ, ఆంగ్లం– నేర్చుకొనడానికి వీలుగా నేటి విద్యావ్యవస్థను సంస్కరించవలసిన అవశ్యకత కలదు. ఇందుకు కోరిలేషన్ పద్ధతి బహుళ భాషలను నేర్చుకొనడానికి తోడ్పడగలదు.

సమాజంలో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యలో కూడా మార్పు రావడం అవసరం, శాస్త్రములు, కళలు విద్యార్థి విద్యావసరాలకు అనుగుణంగా సమన్వయపరచి విద్యార్థులకు బోధించాలి.

నేటి విద్యావ్యవస్థలో క్రమశిక్షణ కానరావడంలేదు. అందుబాధ్యులు విద్యార్థులుగాని, తల్లిదండ్రులుగాని. ప్రభుత్వంకాని కాదు దానికి ప్రధానకారణం డెరిలేషన్‌లు. లాజిక్, టాండెమ్ డివిజిన్‌లు. కోరిలేషన్ రమణీయమైన వ్యాకరణ రచన. అన్య భాషలను బోధించడంలో డైరెక్ట్ పద్ధతి కూడా దీనికి కారణం.

అన్య భాషలు విద్యార్థికి కొత్తకావడం వల్ల, విద్యార్థికి అది అర్థం కాకపోవడంతో సందేహాలను తీర్చుకొనడానికి, ఉపాధ్యాయుని ప్రశ్నించడానికి అవకాశం వుండదు.

ఈ అయోమయ పరిస్థితివల్లనే విద్యార్థి శక్తిసామర్థ్యాలు దెబ్బతింటున్నది.

అందువల్ల ఈ పరిస్థితిని తొలగించడానికి కోరిలేషన్ పద్ధతి ప్రవేశపెట్టడం చాలా అవసరం, ఇది జరిగినప్పుడు అన్య భాషా పరిచయం విద్యార్థికి వీలగుతుంది. ఆ పరిచయానంతరం మాతృభాషలో ఏర్పడిన భావములు ప్రత్యక్షంగా ఇతర భాషలలో చూడడానికి అవకాశంవుంటుంది.

కోరిలేషన్ అంటే కాల భావ రూపములలో భాషల సంప్రదాయం ఏర్పడిన ప్రత్యయములకు సర్వ సమానం. ఇది అనువాదం కాదు కాని భావమును సరిపుచ్చడానికి అవకాశం వున్నది.

అందువల్ల మాతృభాషలో భాషా సంప్రదాయానుగుణంగా వాక్య నిర్మాణం చేసి ప్రత్యయముల కోరిలేషన్ గమనించిన ఎడలో, అన్ని భాషల వాక్య ధోరణి వాటి సంప్రదాయకంగా విద్యార్థికి గోచరించగలదు.

ఈ కోరిలేషన్ పద్ధతిని నేను ప్రదర్శనల ద్వారా స్పష్టం చేయగలను.

ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం, విద్యా శాఖ, శాసన సభ్యులు, విద్యావేత్తలు గమనించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మద్దాలి గోపాలకృష్ణయ్య.
విజయవాడ,

చెరకు ధర

ఇటీవల వార్తా పత్రికలలో పందదార పరిశ్రమ గురించి, 68–69 సంవత్సరం చెరకు ధర గురించి ఎన్నో వార్తలు వస్తున్నవి. అయితే వాస్తవ విషయాల పరిజ్ఞానం వల్ల చదువరులకు అసలు సమస్య అవగాహనకాగలదు.

గత సంవత్సరం దేశంలో ఉత్పత్తియైన మొత్తం 42 లక్షల టన్నుల పందదారలో రెండు లక్షల టన్నులను స్వేచ్ఛా విపణిలో విక్రయించుటకు అనుమతించారు. మిగతాది లెవీ పందదారగా పరిగణించారు. అప్పుడు స్వేచ్ఛా విపణిలో బస్తాకు రు 350 చొప్పున లభించింది, కాని ఇప్పుడు బస్తా ధర రు 200 కి తగ్గింది.

ఈ సంవత్సరం దేశం మొత్తం మీద దాదాపు 80 లక్షల టన్నుల పంట పండుతుందని అంచనా వేయబడింది. దానిలో 21 లక్షల టన్నులు లెవీ పందదారగా విడుదల చేయాలని రెండు లక్షల టన్నులు స్వేచ్ఛగా విక్రయించడానికి అనుమతించాలని ఇది వరకే నిర్ణయించారు. అంటే ఈ సంవత్సరం లెవీ విధించబడే పందదార గత సంవత్సరం మొత్తం ఉత్పత్తికి దాదాపుగా సమానమవుతుందన్నమాట. అటు వంటప్పుడు స్వేచ్ఛా విపణిలో బస్తాకు రు 200 కంటె ఎక్కువ అశించడం హాస్యాస్పదం.

66–67 సంవత్సరం పంటకాలంలో అదనపు పంటకు గత సంవత్సరం సెంట్రల్ ఎక్సయిజ్ రిబేటు యివ్వగా ప్రస్తుత పంటకాలానికి ఇంతవరకూ ప్రకటించలేదు, అంటే కాబోదా గత సంవత్సరం ఎగుమతుల కోటా 95 వేల టన్నులు మాత్రమే వుండగా, ఈ సంవత్సరం దాదాపు మూడు లక్షల టన్నుల వరకు వుంటుందని తెలుస్తున్నది. దీని వల్ల పందదార మీదుంచి అదనపు భారం ఎక్కువుతుంది.

కేంద్ర ప్రభుత్వం తన పందదార విధానాన్ని ప్రతి సంవత్సరం మారుస్తున్నందువల్ల మధ్యంతర ఎత్తకం ఒకటి ఏర్పాటు చేయడానికి అవకాశము లేకపోవుచున్నది.

ఈ సందర్భంలో మనసరిహద్దు మద్రాసు రాష్ట్రంలో టన్ను చెరకు ధర రు. 80 చొప్పున నిర్ణయించారనే విషయం మరువ కూడదు, దాని ఫలితంగా ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది, అందుచేత 67.68 సంవత్సరంలో మామూలుగా స్వేచ్ఛా విపణిలో ఎక్కువ పందదార తక్కువ రేట్లపై వారు విడుదల చేయడానికి అవకాశం వున్నది

పి వి. రమణ
అనకాపల్లి.

శ్రీ

మెకాంగ్ డెల్టాలో గెరిల్లాలపై కాల్పులు: 70 మంది మరణం

సైగాన్, డిసెంబర్ 1—

మెకాంగ్ డెల్టా ప్రాంతంలో నిన్న రోజల్లా జరిగిన పోరాటంలో 70 మంది గెరిల్లాలు మరణించినట్టు అమెరికన్ సైనిక ప్రతినిధి ప్రకటించారు.

అమెరికా సేనలు, హెలికాప్టర్ దళాలు రాకెట్లతో శరమ్ములతో వియత్నాంగ్ శ్రేందంపై అగ్నివర్షం కురిపించినట్టు అయన తెలిపారు.

గస్తీహెలికాప్టర్ దళం విన్న తెల్లవారుజామున సైగాన్‌కు ఆగ్నేయంగా 60 మైళ్ళలో వున్న డెల్టా పరిచేలలో దాగి వుండగా గెరిల్లాలు ఉపికిని కనుగొన్నది.

హెలికాప్టర్ ద్వారా ఆ ప్రాంతానికి అమెరికా సేనలను తరికించారు. గెరిల్లాలకు, అమెరికా సేనలకు మధ్య పెక్కు తీవ్రమైన సంఘర్షణలు జరిగాయి. అమెరికన్ సేనలకు నష్టాలు కలిగినట్టు వార్తలు అందలేదు.

ఉత్తర రాష్ట్రమైన క్వాంగ్‌నామ్‌లోని అన్‌హోవాకు ఈశాన్యంగా రెండు మైళ్ళలో వున్న ప్రాంతంలో జరిగిన శరమ్ముదాడులలో 30 మంది ఉత్తర వియత్నాం సైనికులు విహతులైనట్టు అమెరికా ప్రతినిధి చెప్పాడు.

శ్రీ హారిమన్ వాషింగ్టన్ పయనం

పారిస్, డిసెంబర్ 1— వియత్నాం పారిస్ శాంతి చర్చలలో పాల్గొంటున్న అమెరికా ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ అవెరెల్ హారియన్ నేడు తిరిగి వాషింగ్టన్ వెడుతున్నాడు. వచ్చేవారం అక్కడ జరగనున్న మానవ హక్కుల కమిషన్ సమావేశానికి అయన హాజరౌతాడు. శ్రీహారిమన్ ఈ కమిషన్ అధ్యక్షులు.

అయన వాషింగ్టన్‌లో వున్నప్పుడు జాన్సన్, విత్సన్‌లతో చర్చలు జరుపుతాడు.

శ్రీ హారిమన్ వచ్చే వారం ఆఖరున తిరిగి పారిస్ వచ్చి, వియత్నాంపై తొలి పాఠిగా జరగగల వాల్సువక్షం సమావేశంలో పాల్గొన గలరని భావిస్తున్నారు.

శ్రీ లామే పారిస్‌రాక ఆలస్యమైనందు వియత్నాం విస్తృత శాంతి సమావేశానికి చేస్తున్న వన్నాహాలు మందగింపగల అవకాశాలు లేవని ఇక్కడ అమెరికా అధికారులు స్పష్టం చేశారు.

ఇద్దరు భారతీయ కవులకు ఫ్రాన్స్‌లో విశిష్ట గౌరవం

పారిస్, డిసెంబర్ 1— తాము రచించిన గ్రంథాలను ఫ్రెంచి భాషలోకి అనువదించినందుకు ఇక్కడి ఫ్రెంచి సారస్వత వర్గాలు అమిత హర్షాన్ని ప్రకటించాయి

పారిస్ రాయబార కార్యాలయంలో మిలిటరీ అటాచీగా పనిచేస్తున్న బ్రిగేడియర్ నరేంద్రపాల్ సింగ్ "ఛాంట్స్ స్పిరిచ్యువల్ డెన్ ఇండ్" (కీర్ అధ్యాత్మిక కీర్తనలు) అన్న గ్రంథం వ్రాశారు.

అయన భార్య ప్రభాజెక్ కౌర్ విశిష్టమైన "గ్రాండ్ క్రిక్ డిలా రోక్ డి ఫ్రాన్స్" అన్న బిరుదు పొందింది.

ఆమె ఇండియాలో 'పద్మశ్రీ' బిరుదు పొందిన వంశాచి కవయిత్రి.

ఆమె భర్త వంశాచి హిందీ, ఇంగ్లీషు భాషలలో నవలాకారుడు అయన వ్రాసిన గ్రంథాలు కొన్ని భారతీయ విశ్వవిద్యాలయాలలో మాస్టర్స్ డిగ్రీ విద్యార్థులకు పాఠ్య గ్రంథాలు.

అహ్మదాబాద్‌లో కాలేజీ విద్యార్థుల స్వైర విహారం

బస్సులపై, భవనాలపై రాళ్ళ వర్షం

అలహాబాద్, డిసెంబర్ 1— స్థానిక అగర్వాల్ కాలేజీకి చెందిన 500 మంది విద్యార్థులు విన్న అరగంటసేపు పట్టణ వీథులలో స్వైరవిహారం చేశారు. రోడ్ ప్రక్కనే వున్న దుకాణాలపై నను, భవనాలపైనను విద్యార్థులు రాళ్ళ వర్షం కురిపించారు.

విద్యార్థుల స్వైరవిహారానికి భయపడిన దుకాణాల యజమానులు వెంటనే దుకాణాలను మూసివేశారు. రెండు ప్రభుత్వ రవాణా సంస్థలపై కూడా ప్రదర్శకులు రాళ్ళు రువ్వారు.

సాయుధ పోలీసుల దళం ఆ ప్రాంతానికి రాగా విద్యార్థులు వలాయనం చిత్తగించారు, ఈ వి దర్శంగా అరుగురు విద్యార్థులను కస్టడీలోకి తీసుకున్నారు.

లక్నోలో అరుగురు విద్యార్థుల అరెస్టు

పోలీసులపై రాళ్ళు రువ్విన కారణంగా

లక్నో, డిసెంబర్ 1— నిషేధపు టుత్తర్వులను ఉల్లంఘించినందుకు లక్నో యూనివర్సిటీ వెలువల మొన్న ఒక పైన్సు రివిర్సి స్కూలర్‌తోసహా అరుగురు యూనివర్సిటీ విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

విద్యార్థులు విపరీత రాళ్ళ నుంచి తమను కాపాడుకోనడానికి పెట్టిన రేకులముందు పోలీసులు వారిని బిలబెట్టారు.

రాళ్ళు విద్యార్థులకు తగలగలవన్న భయంతో ప్రదర్శకులు రాళ్ళు రువ్వడం నిలిపివేశారు.

గత ఏడాది జరిగిన హింద్ అనుకూల ఆందోళన సందర్భంలో అరెస్టు అయిన లక్నో యూనివర్సిటీ విద్యార్థులను విడుదల చేయవలసిందిగా కోరుతూ విద్యార్థులు మూడు రోజులుగా ఆందోళన జరుపుతున్నారు.

యూనివర్సిటి సమీపంలోని హనుమాన్ పేట అనే మరొక వంతెనవద్ద పోలీసులపై విద్యార్థులు విన్న పగలంతా రాళ్ళు రువ్వుతూనే వున్నారు.

మరొక కాలేజివద్ద పోలీసులపై విద్యార్థులు పెద్ద ఎత్తున రాళ్ళు రువ్వారు. ఈ సందర్భంలో నలుగురు విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

మరి రెండు, మూడు విద్యాసంస్థల సమీపంలో కూడా విద్యార్థులకు, పోలీసులకు మధ్య సంఘర్షణలు జరిగినవి.

స్వాతంత్ర్య యోధుడు శ్రీ సత్యారిపతిరాయ్ కాలధర్మం

కలకత్తా, డిసెంబర్ 1— ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, స్వాతంత్ర్య యోధుడు శ్రీ సత్యారిపతిరాయ్ మొన్న ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 89 సంవత్సరాలు.

శ్రీ రాయ్‌కు ముగ్గురు కుమారులు. ఎనిమిది మంది కుమార్తెలు వున్నారు.

1921 లో మహాత్మా గాంధి పిలుపు నందుకొని సహాయ నిరాకరణోద్యమంలో చేరడానికి ఆయన న్యాయవాదవృత్తి నుంచి విరమించారు. దేశబంధు చిత్తరంజన్‌దాస్ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా వుండగా ఆయన కార్యదర్శిగా పని చేశారు.

హిందీసేవక్ సంఘ్ కార్యవర్గం నియామకం

న్యూఢిల్లీ, డిసెంబర్ 1— హిందీసేవక్ సంఘ్ కార్యవర్గంలో పలువురు పార్లమెంట్ సభ్యులు, విఖ్యాత వక్తికారవయితలు, భాషా పేత్తలను శ్రీ సేఠ్ గోవిందదాస్ నియమించారు.

రాజకీయాలను అధ్యయనం చేయడం తన్న వాటిలో తలదూర్చరాదని విద్యార్థులకు మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కరుణానిధి సలహా నిచ్చారు.

భారత పరిపాలనా సంస్థ ప్రచురించిన "ఫ్రేమింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా" అనే గ్రంథం అయిదు సంపుటాలను ఆవిష్కరిస్తున్న రాష్ట్రపతి జాకిర్‌హుస్సేన్. హోం మంత్రి శ్రీ చావన్‌నుకూడా ఫొటోలో చూడవచ్చు

"మానవుని చంద్రమండల యాత్ర ఇంతలో సాధ్యంకాదు"

రష్యన్ రోదసీ యాత్రికుడు బైకోవ్‌స్కీ భావన

మాస్కో, డిసెంబర్ 1—మానవుడు చంద్రమండలంపై అడుగుపెట్టడానికి ఇంకా చాలకాలం పడుతుందని సోవియెట్ రోదసీ యాత్రికుడు వాలెరీ బైకోవ్‌స్కీ "టాస్"తో జరిపిన ఒక ఇంటర్వ్యూలో చెప్పినట్టు విన్న వెల్లడైనది.

శ్రీ బైకోవ్‌స్కీ తన ఇంటర్వ్యూలో ఇంకా ఇలా పేర్కొన్నారు :

"మానవుడు చంద్రమండలంమీద సురక్షితంగా దిగి, అక్కడ తన తొలి అడుగుపెట్టడం ఇంతలో సాధ్యం కాదు.

"సోవియెట్ యూనియన్ ప్రయోగించిన జాండ్ పద్దతి రోదసీ నౌకలు తమ యాత్రను విజయవంతంగా సాగించగలిగాయి. అవి భూమి నుంచి తిరిగి వస్తూ నీటి మీదనేకాక భూమిమీద కూడా సురక్షితంగాదిగగలిగాయి. జాండ్-5— జాండ్-6 ప్రయోగాలు రోదసీ పరిశోధనకు అపారావకాశాలను కలిగించాయి.

"భార రహిత స్థితి నాకు ఆనందాన్ని కలిగించింది. కాస్మిక కిరణాల నుంచి మన్నును తక్కువగా అందనా వేయడం వివేకవంతంకాదు. అయితే, రోదసీ యాత్రను జరుపుతున్న మానవుని రక్షణకు శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు ఉత్తమ మార్గాలు కనుగొన్నారు."

చంద్రమండల చిత్రాలు

జాండ్-6 సోవియెట్ స్వయం చోదితమైన రోదసీ పరిశోధన కేంద్రం క్రిందటి నెలలో భూ ఉపగ్రహాన్ని పరిభ్రమించినప్పుడు 2,060మైళ్ళ మొదలు కొని 6,875 మైళ్ళ దూరంలో వుండి చంద్రోపరితల చిత్రాలను తీసినట్టు విన్న టాస్ ప్రకటించింది.

చిత్రాల తొలి పరంపర సంపూర్ణ చంద్ర మండలాన్ని ప్రతిఫలింపజేస్తున్నాయని, భూమినుంచి పరికిస్తే కనిపించని చంద్రమండలం పశ్చిమ భాగాన్ని కూడా ఈ ఫొటోలు ప్రదర్శిస్తున్నాయని. అని పెక్కు బిలాలను స్పష్టంగా నూచిస్తున్నవని టాస్ వెల్లడించింది.

ఈ ఫోటోలలో కొన్ని భూమి వైపు త్యాలను దోర్తకం చేస్తున్నాయి. మేఘావృతమైన భూ మండలాన్ని అని స్పష్టంగా ప్రదర్శించాయి.

ఈ చిత్రాలలో మూడింటిని నేడు మాస్కో వార్తా పత్రికలు ప్రచురించాయి.

మరొక కాస్మాస్ ఉపగ్రహ ప్రయోగం

సోవియెట్ యూనియన్ నిన్న మానవరోదితం కాని మరొక కాస్మాస్ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. ఈ ఉపగ్రహం పేరు కాస్మాస్-258. అది రోదసీలోని శాస్త్రీయ పరికరాలను కొనిపోయినది. అది రోదసిపై పరిశోధనలు నిర్వహిస్తుంది.

రెండు శాస్త్రీయ ఉపగ్రహాల ప్రయోగ సన్నాహాలు

కేప్‌కెనెడీ, డిసెంబరు—1

ఈ వారంలో రెండు శాస్త్రీయ ఉపగ్రహాలు కక్ష్యలో ప్రవేశించనున్నాయి. అందులో ఒకటి అమెరికన్‌లది. రెండవది యూరోపియన్‌లది. ఇవి ఖగోళ శాస్త్రంలో నూతనాధ్యాయాన్ని సృష్టించనున్నాయి. భూమి అయస్కాంత మండలంపై అవి అపూర్వమైన పరిశోధనలు నిర్వహించనున్నాయి.

సముద్ర కోతకు గురిఅయిన విశాఖ బీచ్ రోడ్డు

కేంద్ర మంత్రులు డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, కె. ఎల్. రావుల సందర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, డిసెంబర్ 1 — విశాఖపట్టణంలో సముద్రకోతకు గురిఅయిన బీచ్‌రోడ్డు, ఇళ్ళను కేంద్రమంత్రులు డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు, డాక్టర్ కె.ఎల్. రావు నిన్న సందర్శించారు.

ఈవిషయంపై కేంద్రమంత్రులు రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలు జరిపారు. సంవత్సరానికి 240 లక్షల క్యూబిక్ అడుగుల ఇసుకను తోడిపోయగల డ్రెడ్జర్‌ను పోర్టు ట్రస్టు కొనుగోలు చేసింది.

బోటర్‌హార్బర్ నిర్మాణం పూర్తి అయినప్పుడు సముద్రకోత తగ్గిపోగలదని డాక్టర్ శ్రీ వి.కె. ఆర్. వి. రావు చెప్పారు. అప్పటి వరకు డ్రెడ్జర్, బౌల్డర్స్‌బీచ్‌ని రక్షించగలవని ఆయన అన్నారు.

"పోర్టుట్రస్టువారు ఇసుకను తోడివేసి నంతమాత్రంచేత లాభంలేదు. రాష్ట్ర ప్రభుత్వంకూడా తగిన చర్యలు గైకొనాలి. అని ఆయన అన్నారు. లేనిపక్షంలో డబ్బు దండగతప్ప ఏమీ జరగదు" అని ఆయన విశద పరచారు.

ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఎనిమిది లక్షలు అవసరమని చెప్పారు, రాష్ట్ర ప్రభుత్వం ఇందుకోసం ఇప్పుడు నాలుగు లక్షలు ఖర్చు పెట్టినట్టు ఆయన చెప్పారు. కేంద్రం తగిన సహాయంచేయాలని ఆయన అర్థించారు.

పోర్టు ప్రాంతంలో కొత్తగా నిర్మింపనున్న హెవీ బ్లోటింగ్ క్రేన్స్ ఫ్యాక్టరీ రెండవ ఎరువుల కర్మాగారం స్థలాలను మంత్రులు సందర్శించారు.

పార్లమెంట్ ఉప ఎన్నికలో శ్రీ మీనన్ పోటీకి అవకాశం

హోషియార్పూరు, డిసెంబర్ 1 —మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న ఇక్కడ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, హోషియార్పూరు పార్లమెంటరీ ఉపఎన్నికలో పోటీచేసే విషయమై తాను ఇంకా నిర్ణయాన్ని తీసుకొనలేదని చెప్పారు.

అయితే ఆ నియోజకవర్గం ప్రజలు కోరిన పక్షంలో పోటీ చేయడానికి తాను వెనుకాడబోనని శ్రీ మీనన్ చెప్పారు.

ప్రజలలో నానాటికి అధికారణ పొందుతున్న రాఫెల్స్ నుంచి లాభాలు క్రమంగా పెరగగలవని మద్రాసు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ కరుణానిధి వ్రకటించారు.

బ్రాడ్ గేజ్ లైన్‌గా గుంటూరు - మాచర్ల సెక్షన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—నడికూడె—సికింద్రాబాద్‌ల మధ్య కొత్త బ్రాడ్‌గేజ్ నిర్మాణానికి. గుంటూరు-మాచర్ల మీటర్ గేజ్ సెక్షన్ బ్రాడ్‌గేజ్‌గా మార్చేందుకు అవసరమైన సాంకేతిక ఇంజనీరింగ్, ట్రాఫిక్ సర్వేలకు రైల్వే మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది.

నడికూడె—సికింద్రాబాద్ లైన్ పొడవు 186 కిలో మీటర్లు. గుంటూరు మాచర్ల పొడవు 128 కిలోమీటర్లు. దక్షిణ మధ్య రైల్వే ఈసర్వేకార్యక్రమంనిర్వహిస్తుంది.

నాగార్జునసాగర్ రిజర్వాయర్ క్రింద ఆయకట్టు ప్రాంతంలో భారీఎత్తున జరిగే వ్యవసాయాభివృద్ధివల్ల అవసరమయే రవాణా సౌకర్యాలు కల్పించే నిమిత్తం హైదరాబాద్ నుంచి విజయవాడకు దక్షిణంగావున్న ప్రాంతాలకు దగ్గరి రైలు సంబంధాలు కల్పించడంకోసం సికింద్రాబాద్ నుంచి నాగార్జునసాగర్ వరకు రైల్వేలైన్ అవసరం గురించి ఆలోచించనీయబడ ఈ సర్వే జరుగుతున్నది.

సరిహద్దు రక్షణ దళం గణనీయ కృషి

డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ వివరణ

షిలాంగ్, డిసెంబర్ 1—మూడు సంవత్సరాల క్రితమే ఏర్పడిన లేహ్రాయుపు సరిహద్దుల భద్రతా సైన్యాలు ఇప్పుడు పెద్ద కార్యకలు తీసుకొనగలిగే స్థాయిలో వుండకపే కాకుండా అవసరమైతే విశ్రాంతి తీసుకొనగలిగే స్థితిలో వున్నదని సరిహద్దు భద్రతా దళాల డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ బ్రిగేడియర్ ఎమ్.ఎల్. బారువా చెప్పారు.

"దేశ భద్రత విశ్వసనీయమైన రక్షణలో వున్నది" అని ఆయన సరిహద్దు సైన్యం అభివృద్ధిని సమీక్షించారు.

ఈ సరిహద్దు రక్షణ దళం భద్రతలో పాకిస్తాన్‌ను అంటిపెట్టుకొన్న 4636 మైళ్ళ పొడవున వున్నది. హిమాద్రాదిరమైన పర్వత సానువుల నుంచి సారవంతమైన కొండ లోయల వరకు ఈ సైన్యం పరిరక్షణలో వున్నది.

ఈ సైన్యం 1965 డిసెంబరు ఒకటిన ఏర్పడింది. నేడే దాని జన్మదినం.

ఈ సరిహద్దు రక్షణ దళం ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో వున్నది. డైరెక్టర్ జనరల్ శ్రీ కె. ఎఫ్. రుస్తుంజీ దీనికి ప్రధానాధికారి.

దీనికి మూడు ఫ్రాంటియర్ ప్రధాన కార్యాలయాలు వున్నాయి. వీటికి ఇన్‌స్పెక్టర్స్ జనరల్స్ ఇన్‌కమాండ్ అధికారులు.

వివిధ రాష్ట్రాలకు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్స్ జనరల్ అధికారులు వారి పర్యవేక్షణలో బెటాలియన్ కమాండ్స్ వుంటాయి.

ముస్లిం మెజారిటీతో కేరళలో కొత్త జిల్లా

మళ్ళీ దేశాన్ని విభజించడమేనని జిల్లా వ్యతిరేక ప్రతినిధివర్గం వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 1—కేరళలో ముస్లిం అధిక సంఖ్యాక వర్గంతో ఏర్పడబోయే కొత్త జిల్లా మత ప్రాతి పదికపై దేశాన్ని మరొకసారి విభజించినట్టు చేయగలదని ముగ్గురు పార్టుల గల జిల్లా విభజన వ్యతిరేక ప్రతినిధివర్గంవారు విన్న ఇక్కడ విలేకరులతో అన్నారు.

వీరు కేంద్ర నాయకులతో చర్చలు జరపడానికి ఇక్కడకు వచ్చారు.

ఈ ప్రతినిధివర్గంలో సర్వోదయ నాయకులు శ్రీ ఎ. కుట్టి శంకరన్ నాయర్, శ్రీ ఆర్.ఎ. వేలాయుధన్, శ్రీ ఓ. రాజగోపాలన్ ఉన్నారు.

శ్రీ రాజగోపాలన్ శాస్త్రి జనసంఘం అధ్యక్షులు.

ఈ ముగ్గురు కేంద్ర హోం మంత్రివి, రక్షణ మంత్రివి, ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరివి, న్యాయమంత్రి శ్రీ గోవిందమీనన్‌ను కలుసుకున్నారు.

ప్రధాన మంత్రి వి కలుసుకొనలేక పోయామని ఆ ప్రతినిధి వర్గం చెప్పింది.

ఈ క్రొత్త జిల్లా ఏర్పరచాలన్న విన్నయానికి పరిపాలనా సంబంధంగా సమర్థనీయమైన కారణం ఏమీ అగుపించడంలేదని, కేవలం రాష్ట్రముఖ్యమంత్రి ముస్లిం లీగ్ వత్తిడులకు లొంగిపోవడమేనని, లీగ్ అయినా ఇది తమ ఆత్మగౌరవానికి సంబంధించినదిగా భావిస్తున్నదని ఆ ప్రతినిధి వర్గం పేర్కొన్నది.

పాకిస్తాన్ ఏర్పడాలన్న ఆందోళన జరిగిన కాలంలో ముస్లింలీగ్ జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలలో కొన్నింటిని వారు ఉదహరిస్తూ, ఈ జిల్లా ఏర్పాటు అనేది "ముస్లిం రాష్ట్రాన్ని ఏర్పరచాలి" అని వేయబోయే భారీ ప్రణాళికలో ఒక భాగమని, దానిపేరు "మోహన్ స్థాన్" కాబోదని, దీనిలో లక్షదీవులు కూడా వుంటాయని, క్రమంగా ఇది పాకిస్తాన్‌తో కలిసిపోయేటట్టు చేయడమే ప్రణాళిక అని ఆ ప్రతినిధివర్గం చెప్పింది.

హరిజనుల ఆలయ ప్రవేశం: స్త్రీల ఆగ్రహం

మేసానా, డిసెంబర్ 1—గుజరాత్‌లోని కలోక్ తాలూకా పానర్ గ్రామంలో కొందరు హరిజన మొన్న గుడికిపోతూ రాళ్ళుదువ్విన పరితంగా ఒక పోలీసుతోసహా అరుగురు గాయపడ్డారు.

దేవాలయ ప్రవేశం చేయడానికి జిల్లా అంతటి నుంచి సుమారు మూడు వందల మంది హరిజనులు ఈ గ్రామానికివచ్చారు. వారొక దేవాలయంలో ప్రవేశించి, మరొక దేవాలయానికి పోతుండగా, అక్కడచేరిన ఒక మహిళల బృందంవారు హరిజనులపై రాళ్లు విసరడం ప్రారంభించారట.

మేసానా నుంచి, కలోక్ నుంచి పోలీసులు హుటాహుటిగా వచ్చారు.

అరబ్ శరణార్థుల సమస్య

ఇజ్రాయెల్‌కు ఇండియా అభ్యర్థన

న్యూయార్క్, డిసెంబరు 1— భద్రతా సమితిలోకి కొత్తగా అరబ్ శరణార్థులను తిరిగి రావడానికి ఇజ్రాయెల్ అనుమతించాలనే విజ్ఞప్తిని ఇండియా విన్న సమితి జనరల్ అసెంబ్లీ రాజకీయసంఘంలో సమర్పించింది.

బ్రిటన్, అమెరికాలు కూడా ఇట్టి విజ్ఞప్తి చేశాయి. అయితే, ఇజ్రాయెల్ ఈ విజ్ఞప్తులను సరిగ్గాగనలో కితీసుకున్నట్టుకన్పించడంలేదు.

పాలస్తీనా ప్రజలకు న్యాయం కలుగజేసే చర్యలు గైకొనాలని ఇండియా అభ్యర్థించింది శరణార్థుల సమస్యను పరిష్కరించడానికి అవకాశాలున్నాయని, అన్నదే సత్వమ అనియాలో శాంతి పునరుద్ధరణ జరగగలదని ఇండియా పేర్కొన్నది.

రేపల్లె తాలూకా విద్యాభివృద్ధి సంఘము, రేపల్లె

రేపల్లె తాలూకాలోని వస్త్రీయు శ్రీ వెంగళూడి రామకృష్ణ I. C. S. (Retd) గారిచే నగరంలో కళాశాల స్థాపించుటకు వాగ్దానమొనర్చిన స్థలములో కళాశాల స్థాపించుటకు తాలూకాలోను, పరిసర గ్రామములలోని దాతలు యిచ్చిన విరాళములకు హృదయపూర్వకమైన అభివందనములు తెల్పుచు వారి విరాళముల మొత్తములు ఈ క్రింద ఉదహరించుచున్నాము. సదరు వాగ్దానములకు సహాయపడిన తాలూకాలోని పెద్దలకు ముఖ్యముగా శ్రీ యార్లగడ్డ అంకినీడుప్రసాద్‌గారికి (M.P.) మా అభివందనములు తెల్పుకొనుచున్నాము. ఇంకా కలవవలసిన దాతలను త్వరలో కలుసుకొని వారి వాగ్దానములను తర్వాత ప్రకటించగలము. సదరు వాగ్దానములను 31 మార్చి 1969 లోపుగా పై సంఘము కోరిన బ్యాంకులోగాని, కార్యదర్శిగార్కిగాని చెల్లించవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు,

Dr. నాదెళ్ళ వెంకటకృష్ణారావు,

Dr. మైనేని సీతారామయ్య.

వ.నెం.	దాతపేరు	గ్రామము	వాగ్దానము మొత్తం
1.	శ్రీ డాక్టరు నాదెళ్ళ వెంకటకృష్ణారావు	రేపల్లె	10,000.00
2.	శ్రీ డాక్టరు మైనేని సీతారామయ్య	రేపల్లె	10,000.00
3.	శ్రీ దామెర్ల వీరవెంకటసత్యనారాయణ	ఉల్లిపాలెం	10,000.00
4.	శ్రీ మైనేని రాజగోపాలరావు	చిట్రగుడ్డ	10,000.00
5.	శ్రీ వేపూరి పట్టాభిరామారావు	మూరేపల్లి	10,000.00
6.	శ్రీ గోవర్ధనగిరి వెంకటసుబ్బారావు	మూరేపల్లి	10,000.00
7.	శ్రీ కాట్రగడ్డ బాలకృష్ణయ్య	తడికలపూడి	10,000.00
8.	శ్రీ వెంగళూడి వెంకట్రామయ్య	వెలిగళ్ళవారిపాలెం	10,000.00
9.	శ్రీ కుర్రా దుర్గాప్రసాదరావు సోదరులు	రావిఅనంతవరం	10,000.00
10.	శ్రీ వల్లభనేని కుటుంబరామయ్య	పజ్జవారిపాలెం	10,000.00
11.	శ్రీ వల్లభనేని వెంకటసుబ్బయ్య	పజ్జవారిపాలెం	10,000.00
12.	శ్రీ దేవభక్తుని వెంకటసుబ్బారావు సోదరులు	రేపల్లె	10,000.00
13.	శ్రీ గాజుల కోదండరామయ్య సోదరులు	శ్రీరామపురం	10,000.00
14.	శ్రీ తుంగల గోపాలస్వామి	పెన్నం	10,000.00
15.	శ్రీ గురం శ్రీరామాంజనేయులు	కూచినపూడి	10,000.00
16.	శ్రీ పొన్నూరు వెంకటరామారావు	కూచినపూడి	10,000.00
17.	శ్రీ వెంగళూడి సత్యనారాయణ సోదరులు	బెల్లంవారిపాలెం	10,000.00
18.	శ్రీ మంతెన వెంకటరాధాకృష్ణరాజుసోదరులు	మంతెనవారిపాలెం	10,000.00
19.	శ్రీ డాక్టరు కొత్తపల్లి రామకృష్ణారావు	గరం	10,000.00
20.	శ్రీ వేములపల్లి కుటుంబరావు సోదరులు	జూలపాలెం	10,000.00
21.	శ్రీ మొవ్వ సత్యనారాయణ సోదరులు	తమ్మవారిపాలెం	10,000.00
22.	శ్రీ వేములపల్లి చలపతిరావు	రేపల్లె	5,000.00
23.	శ్రీ వేములపల్లి రాధాకృష్ణమూర్తి	రేపల్లె	5,000.00
24.	శ్రీ నల్లూరి తుజంగయ్య	రేపల్లె	5,000.00
25.	శ్రీ ప్రభల కృష్ణమూర్తి	రేపల్లె	5,000.00
26.	శ్రీమతి గుత్తికొండ శకుంతలమ్మ	రేపల్లె	5,000.00
27.	శ్రీ సుఖవాసి సూరయ్య	రేపల్లె	5,000.00
28.	శ్రీ కాట్రగడ్డ శివరామకృష్ణయ్య	రేపల్లె	5,000.00
29.	శ్రీ తడవర్తి రామమోహనరావు	రేపల్లె	5,001.00
30.	శ్రీ కొత్త వెంకట నరసింహారావు	ఉల్లిపాలెం	5,000.00
31.	శ్రీ చూళ్ళిపాళ్ళ రత్తయ్య	ఉల్లిపాలెం	5,000.00
32.	శ్రీ వక్కపట్ల శ్రీమన్నారాయణ	ఉల్లిపాలెం	5,000.00
33.	శ్రీ గార్లపాటి కోటయ్య	ఉల్లిపాలెం	5,000.00
34.	శ్రీ నాగళ్ళ వెంకట్రామయ్య	ఉల్లిపాలెం	5,000.00
35.	శ్రీ కాట్రగడ్డ రామకృష్ణయ్య	తడికలపూడి	5,000.00
36.	శ్రీ కొసరాజు వెంకటరత్నం	పెదవులివర్రు	5,000.00
37.	శ్రీ కనగాల రామకృష్ణ	పెదవులివర్రు	5,000.00
38.	శ్రీ పుట్టగుంట వెంకటసుబ్బయ్య చౌదరి	నలూరు	5,000.00
39.	శ్రీ నార్ల మోహన్ రంగారావు	మైనేనివారిపాలెం	5,000.00
40.	శ్రీ పర్వూరి బలరామయ్య	పేటేరు	5,000.00
41.	శ్రీ కుడితిపూడి వెంకట్రామయ్య	దేవరపూడి	5,000.00
42.	శ్రీ కుడితిపూడి రాఘవయ్య	దేవరపూడి	5,000.00
43.	శ్రీ పర్వూరి వెంకటరత్న నాగేశ్వరరావు	దేవరపూడి	5,000.00
44.	శ్రీ ఘంటా వెంకట కృష్ణయ్య	గూడవల్లి	5,000.00
45.	శ్రీ మైనేని రాఘవయ్య	వెలిగళ్ళవారిపాలెం	5,000.00
46.	శ్రీ నర్రా కాశీవిశ్వనాథం	దూళిపూడి	5,000.00
47.	శ్రీ వల్లభనేని పూర్ణయ్య	పజ్జవారిపాలెం	5,000.00
48.	శ్రీమతి నర్రా పూర్ణమ్మ	పజ్జవారిపాలెం	5,000.00
49.	శ్రీ రవవరపు సీతారామయ్య	జోలేటు	5,000.00
50.	శ్రీ కాండూరి నరసింహాచార్యులు	ముత్తినపల్లి	5,000.00
51.	శ్రీ వెంగళూడి రాజేశ్వరరావు	బెల్లంవారిపాలెం	5,000.00
52.	శ్రీ కొల్లి వెంకట సూర్యనారాయణ	శింగుపాలెం	5,000.00
53.	శ్రీ రావుకోటి సత్యనారాయణరావు	పేటేరు	5,000.00
54.	శ్రీ డాక్టరు ఖాదర్‌ఖాన్	చెరుకుపల్లి	5,000.00
55.	శ్రీ రావి నాగభూషణం	మంత్రిపాలెం	5,000.00
56.	శ్రీ వసంతం సాంబశివరావు	మంత్రిపాలెం	5,000.00
57.	శ్రీ కంటేటి సత్యనారాయణరావు సోదరులు	మంత్రిపాలెం	5,000.00
58.	శ్రీ వసంతం వెంకటేశ్వర్లు	మంత్రిపాలెం	5,000.00
59.	శ్రీ రావి చంద్రమౌళి	మంత్రిపాలెం	5,000.00
60.	శ్రీ గుత్తా కుటుంబరావు	పమిడిముక్కల	5,000.00
61.	శ్రీ వేములపల్లి వీరరాఘవయ్య	చింతమోటు	5,000.00
62.	శ్రీ మత్తె వెంకట నరసింహారావు	పూషాడపువారిపాలెం	5,000.00
63.	శ్రీ గొగినేని నాగేశ్వరరావు సోదరులు	గూడవల్లి	5,000.00
64.	శ్రీ కనగాల మోహనరావు సోదరులు	పెదపులివర్రు	5,000.00
65.	శ్రీ యమడాలత్తుని రామకృష్ణయ్య	అల్లవర్రు	5,000.00
66.	శ్రీ అలవర్తి వెంకట సూర్యనారాయణ సోదరులు	అల్లవర్రు	5,000.00
67.	శ్రీ వేములపల్లి పూర్ణచంద్రరావు	చింతమోటు	5,000.00
68.	శ్రీమతి మైనేని బసవమ్మ	పెనర్లంక	5,000.00
69.	శ్రీమతి రావి వెంకట నరసమ్మ	మంత్రిపాలెం	5,000.00
70.	శ్రీ యలవర్తి సాంబసదాశివలింగ వరప్రసాద్	బొబ్బర్లంక	5,000.00
71.	శ్రీమతి తల్లపల్లి అఖిలాండమ్మ	రేపల్లె	5,000.00
72.	శ్రీ మేకా శరభయ్య	గుడ్డికాయలంక	5,000.00
73.	శ్రీ కళ్ళ ఆనందరావు	రేపల్లె	5,000.00
74.	శ్రీ యార్లగడ్డ వెంకట కృష్ణయ్య	జూలపాలెం	5,000.00
75.	శ్రీ వేములపల్లి వెంకట నరసయ్య	పెదలంక	5,000.00
76.	శ్రీ పులికొండ రాధాకృష్ణ గుప్త	భట్టిప్రోలు	5,000.00
			4,85,001.00

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
నాగార్జునసాగర్ ప్రాజెక్టు-కుడి కాలువ

"యుగోస్లావియా భద్రతకు ఎట్టి ప్రమాదం లేదు"

మార్షల్ టిటో ప్రకటన

బెల్జ్రేడ్(యుగోస్లావియా) నవంబర్ 30 యుగోస్లావియా భద్రతకు ప్రమాదం ఏర్పడినటు తాము భావించడంలేదని అందువల్ల అమెరికాతోపాటు ఇతరదేశాల హామీల్ని కోరడంలేదని ప్రెసిడెంట్ టిటో నేడిక్కడ చెప్పారు

ఏ దేశం సహాయాన్ని తాను కోరబోవడంలేదని మార్షల్ టిటో నేటి అమెరికాకు తెలియజేశాడు

ఇతర దేశాల సహాయం కోరవలసిన అవసరమేమీ ప్రస్తుతం ఏర్పడలేదని మార్షల్ టిటో నేడు పత్రికాగోష్ఠిలో స్పష్టం చేశారు

ఇండియా, బ్రిటన్‌ల ఉమ్మడి సమస్యలు

మంగళవారంనాడు ఢిల్లీలో చర్చలు ప్రారంభం

న్యూఢిలీ నవంబర్ 30— ఇండియా—బ్రిటన్‌లమధ్య ఉభయ దేశాలకు సంబంధించిన అనేకమైన అంశాలపై రేపు శనివారం వాడుక చర్చలు ప్రారంభమౌతాయి.

బ్రిటిష్ ప్రతినిధి వర్గం విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ మైకేల్ స్టూవర్ట్ నాయకత్వం వహిస్తూ ఈ దేశంలో ఎనిమిది రోజుల అధికార పర్యటనకు శ్రీ మైకేల్ స్టూవర్ట్ సోమవారంనాడు వస్తున్నారు

భారతీయ ప్రతినిధివర్గానికి విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ బి ఆర్ భగత్ నాయకత్వం వహిస్తారు విదేశ వ్యవహారాల కార్యదర్శి శ్రీ టి ఎన్ కౌల్ విదేశాంగశాఖలోని ఇతర సీనియర్ అధికారులు భారత ప్రతినిధివర్గంలో వుంటారు

మంగళవారం నాడు ఉభయ దేశాల మంత్రులు ప్రాథమిక చర్చలు జరుపుతారు. తరువాత రెండు రోజులు అధికారుల్లో చర్చలు జరుపుతారు.

పాకిస్తాన్ దుశ్చర్య

సరిహద్దు నిబంధనలకు వ్యతిరేకంగా గస్తీ కేంద్రాన్ని నెలకొల్పిన సంఘటన

ఫిరోజ్‌పూర్, నవంబర్ 30— ఇండో పాకిస్తాన్ సరిహద్దులో హుస్సేనివాలాకు 160 గజాల దూరంలో పాకిస్తాన్ ప్రభుత్వం సరిహద్దు నియమాలను ఉల్లంఘించి ఒక గస్తీ కేంద్రాన్ని నెలకొల్పినట్టు అధికారికంగా తెలియవచ్చింది.

పాకిస్తాన్ కొత్తగా నెలకొల్పిన గస్తీ కేంద్రాన్ని నేడు భారతీయ పత్రికా విలేకరుల బృందానికి చూపడం జరిగింది.

ఈ విషయమై భారతీయ సరిహద్దురక్షణ దళాలు పాకిస్తాన్ అధికారుల దృష్టికి తెచ్చినట్లు కూడా పత్రికల వారికి తెలియచేయడం జరిగింది.

"అభినవ సహదేవ"
డా॥ యేకెళ్ళ శ్రీరాములుగారి
అనుభవ పశువైద్య చింతామణి
600 పేజీలు : వెల : రు. 12 లు.
పశువుల పాలిట కల్పవృక్షము.
పశువ్యాధులకు అన్నిరకాల
మందులు మా వద్ద దొరుకును.
కోళ్ళ పరిశ్రమ వెల : రు. 3-00.
పీరోజిన్ పాలఉత్పత్తికి
పౌను వెల రు 00
సహదేవ పశువైద్య వార్మశి
మారిస పేట తెనాలి

1969 లో మీ అదృష్టము
మీరు ఒక పోస్టు కార్డుపైన ఏ పువ్వు పేరైనా వ్రాసి మీ అడ్రసు తెలపండి మేము మీకు రాబోయే ఎన్నెండు నెలలో జరుగు ముఖ్య సంఘటనలు—అనగా వ్యాపారంలో లాభనష్టాలు ఉద్యోగములో ప్రమోషన్ ట్రాన్స్‌ఫరు ఎల్లల జననం వివాహం సుఖసంతోషాలు మరియు చెడు నక్షత్రాలకు శాంతి చేసుకొను విధానాలు రు 12) లకే పంపెదము పోస్టేజి అదనం ఒక దఫా చూసిన తృప్తిచెందగలరు

PT DEV DUTT SHASTRI
RAJ JYOTISHI (UV)
P B 86 JULLUNDUR CITY

ఉద్యోగులకు మాత్రమే!
ఉద్యోగులనే సభ్యులుగా జేర్చుకొని ఉద్యోగులకు మాత్రమే రు. 200 నుండి 5000 రూ వరకు చిటీలు అల్పావసరములో చీటీ సొమ్ము పొందవలసి కొందరు సభ్యులు తాత్కాలిక అడ్వాన్సులు.
పోస్టల్ రైలు ఎడిటు డి హాస్పిటల్ మొ॥ శాఖలలో వివిధ తరగతి మొదలు గెజిటెడ్ ఉద్యోగుల వరకు సభ్యులుగా జేరుచున్నారు. మొదటి గ్రూపు నిండగానే మరి సభ్యత్వము రిజిస్ట్రు చేసుకొనవలయును.
ఎంప్లాయిస్ చిట్ ఫండ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (రిజిష్టర్డు)
రామలింగేశ్వరరావు రోడ్ (సత్యనారాయణ రోడ్). సూర్యారావుపేట.
విజయవాడ—2, ఫోన్ : 6770

మద్యనిషేధం అమలుకు కొన్ని రాష్ట్రాల షరతు

ఎక్సయిజ్ రెవిన్యూ నష్టాన్ని కేంద్రమే భర్తీచేయాలని ఢిల్లీ సభలో పునరుద్ఘాటన

న్యూఢిలీ నవంబర్ 30—

మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడంవల్ల ఎక్సయిజ్ రెవిన్యూలో వచ్చే నష్టాన్ని కేంద్ర ప్రభుత్వమే భర్తీచేయాలని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నేడు పునరుద్ఘాటించాయి

నేడిక్కడ జరిగిన కేంద్ర మద్యనిషేధ కమిటీ సమావేశంలో ఈ విజ్ఞప్తిని చేయడం జరిగింది.

ఇప్పటికే మద్యనిషేధాన్ని రద్దుచేయడమో లేదా సడలించడమో చేసిన రాష్ట్రాలు ఆర్థిక క్లిష్ట పరిస్థితి దృష్ట్యా మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టడానికి తమ ఆశక్తతను వెల్లడించాయి.

గాంధీ శతజయంతి రోజునైనా మొత్తం దేశంలో పూర్తి మద్యనిషేధాన్ని ప్రవేశపెట్టాలని ఒక సభ్యుడు సూచించాడు. మొత్తం దేశానికి ఒకేవిధానం పుండేట్టు చేయడానికి. మద్యనిషేధాన్ని రాష్ట్రాంతరాల నుంచి రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూలుకు బదిలీచేయాలని కూడా ఆయన సూచించడం జరిగింది. మద్యనిషేధంపై రాష్ట్రాల విధానాలు విభిన్నంగా వున్నాయని, తమ వాదనను సద్దుతూ ఆయన వివరించాడు. రాష్ట్రాల ఎక్సయిజ్ మంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశాన్ని కేంద్ర వ్యాయశాఖమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ ప్రారంభిస్తూ, మద్యనిషేధం విషయమై రాష్ట్రాలు విభిన్నమైన విధానాలు అవలంబించడం ఆందోళనకరంగా వున్నదని, కొన్ని రాష్ట్రాలు మద్యనిషేధాన్ని పూర్తిగా రద్దుచేయగా, కొన్ని సడలించాయని వివరించారు.

మద్య నిషేధం ప్రవేశపెట్టడంవల్ల ఏర్పడే రెవ్యూ నష్టాన్ని 60 శాతం మేరకు భరించడానికి కేంద్రం సంసిద్ధత ప్రకటించినప్పటికీ, రాష్ట్రాల నుంచి అందుకు సముచిత పోరణి వ్యక్తం కాకపోవడంమిక్కిలి విచారకరమని శ్రీ గోవిందమీనన్ అన్నాడు

మద్య నిషేధం ప్రవేశపెట్టడంవల్ల రెవిన్యూ నష్టపోవడానికి రాష్ట్రాలు సుముఖంగా లేని దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం చేయనున్న 50 శాతం సహాయం రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి క్లిష్టం కాకుండా విచారించడానికి దోహదం చేయగలదని ఆయన వివరించాడు.

ప్రధానితో శ్రీ నంబూద్రిపాద్ భేటీ

రాష్ట్ర పరిస్థితి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 30— కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ విన్న ఇక్కడ ప్రధాన మంత్రిని కలుసుకొన్నారు.

రాష్ట్రంలోని పోలీసు స్టేషన్లపై ఇటీవల జరిగిన దాడులను గురించి తన అంచనాను ఆయన ప్రధానికి వివరించినట్టు తెలుస్తున్నది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి కూడా ఆయన ప్రధానికి వివరించినట్టు తెలుస్తున్నది.

శ్రీ నంబూద్రిపాద్ హోం శాఖ మంత్రి శ్రీ చవన్‌ను కూడా కలుసుకొని, రాష్ట్రంలోని పరిస్థితిని గురించి చర్చించారు.

లండన్ నుంచి సిడ్నీకి కారులో ప్రయాణం

న్యూఢిల్లీ, నవంబర్ 30— లండన్ నుంచి సిడ్నీకి కారులో ప్రయాణంచేసే పందెంలో భాగంగా బ్రిటన్‌కు చెందిన మైకేల్ చేలర్ నేటి సాయంత్రం నాలుగు గంటలకు ఇక్కడకు తన మెర్సిడెజ్ కారులో వచ్చాడు.

మైకేల్ చేలర్ కారు నేటి మధ్యాహ్నం 4.05 నిమిషాలకు హుస్సేనీవాలా చెక్‌పాయింటుకు చేరుకొన్నది.

రెండు నిమిషాలపాటు ఆగిన నిమ్మట శ్రీ చేలర్ తన ప్రయాణాన్ని కొనసాగించాడు.

వల్లభి గ్రామంలో హరిజన దినోత్సవం

కొత్తగూడెం. డిసెంబరు 4— ఖమ్మం పందాయితీ సమితి ఆధ్వర్యాన వల్లభి గ్రామంలో హరిజన దినోత్సవం జరిగినది. ఈ సందర్భంగా జరిగిన మధ్యాహ్న భోజనానికి సుమారు అయిదు వందల మంది హరిజనులు, హరిజనేతరులు వచ్చారు.

పథకు సమితి ప్రెసిడెంటు శ్రీ ఉపేంద్రయ్య అధ్యక్షత వహించారు. జిల్లా కలెక్టరు శ్రీఅమ్జద్ అలీఖాన్, పోలీసు సూపరింటెండెంటుశ్రీకె. రామచంద్రారెడ్డి, మండల వికాసాధికారి శ్రీ బట్టివాలా, జిల్లా సాంఘిక సంక్షేమాధికారి మొదలయినవారు సభలో ప్రసంగించారు.

ఉస్మానియా స్వర్ణోత్సవ విద్యా పథకానికి రు. 25వేల విరాళం

హైదరాబాద్, డిసెంబర్ 1— ఉస్మానియా విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవ విద్యా పథకం కింద ఇంజనీరింగు లేదా టెక్నాలజీ విభాగంలో ఒక ఎండోమెంటు ఫెలోషిప్ సంస్థ నిమిత్తం నిజాం సుగర్ ఫ్యాక్టరీ మేనేజింగు డైరెక్టర్ శ్రీ జి. వి. ఎస్. మణి నుంచి మొన్న రు. 25 వేల విరాళం అందింది.

బెంగాల్ - తూర్పు పాకిస్తాన్ సరిహద్దు పరిరక్షణ

అన్ని హంగులుకల నౌకాదళం నియామకం

కలకత్తా, నవంబర్ 30— సుందరవన డెల్టా ప్రాంతంలో విస్తృతమైన ప్రాంతం నుంచి బంగాళాఖాతం వరకు పశ్చిమ బెంగాల్, తూర్పు పాకిస్తాన్ మధ్యగల అంతర్జాతీయ సరిహద్దు సరిహద్దు రక్షణ దళానికి చెందిన అన్ని హంగులుకల నౌకాదళ విభాగం డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి కార్యకలాపాలు గలదని సరిహద్దు రక్షణ దళానికి చెందిన అధికార ప్రతినిధి తెలియచేశారు.

పశ్చిమబెంగాల్‌కు చెందిన 24పరగణాల జిల్లాలలో సంషేర్‌నగర్ నుంచి సముద్రం వరకు గల 96 కిలోమీటర్ల సముద్ర సరిహద్దు వెంబడే అనేక గస్తీకేంద్రాలను నెలకొల్పడం జరిగింది.

తూర్పురంగంలో నౌకా దళానికి అన్ని హంగులు గల స్థావరాన్ని నెలకొల్పడం జరుగుతున్నది.

"మంత్రి కర్తవ్యం ఏమిటి?"

ఎనిమిది ఏళ్ళ అనుభవం తరువాత కూడా శ్రీ తిమ్మారెడ్డికి జవాబు దొరకని స్థితి

హైదరాబాద్, డిసెంబర్ 1— మంత్రిగా ఎనిమిది సంవత్సరాల అనుభవం కలిగిన తరువాత కూడా మంత్రి ఏమి చేయాలి అన్న విషయం వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డికి ప్రశ్నగానే మిగిలిపోయిందని,

పరిపాలకులు తమముందు పుంచిన దానిని అంగీకరించడమా లేక ప్రజల అవసరాలను ప్రభుత్వాధికారుల ప్రతిపాదనలను పరిస్థితి పరచడమా ?— ఏది మంత్రి చేయాలి ?

తన పాత్ర అనుసంధాన వ్యక్తిగా పుండడమని తాను అనుకుంటున్నానని, అయితే ప్రజల అవసరాలు తీర్చలేనప్పుడు, అధికారులలో పూర్తిగా అంగీకరించలేని సందర్భంతో తాను నిస్సహాయుడుగా వుండిపోవలసి వస్తున్నదని శ్రీ తిమ్మారెడ్డి తెలియజేశారు.

అశ్వనీకుమార్ కారుకు ప్రమాదం

ఫిరోజ్‌పూర్, డిసెంబర్ 1— సరిహద్దు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అశ్వనీకుమార్ ఆయన సతీమణి, జలంధర్ ఫిరోజ్‌పూర్ రోడ్డు మీద గిడ్డెర్ పిండి రోడ్డు రైలు బిడ్డికి సమీపంలో కారు బోల్తా పడిన సందర్భంలో తీవ్ర ప్రమాదం నుంచి దెబ్బలు తగలకుండా తప్పించుకున్నట్లు తెలుస్తున్నది.

కారు డ్రైవర్ సైకిల్‌మీద పోతున్న వ్యక్తిని రక్షించాలని ప్రయత్నించిన సందర్భంగా ఈ ప్రమాదం జరిగిందట.

ఆ తరువాత శ్రీ అశ్వనీకుమార్ ఒక పెళ్ళి బృందాన్ని తీసుకువెడుతున్న బస్సులో హుస్సేనీవాలా వెళ్ళి లండన్—సిడ్నీ కారు యాత్రలో పాల్గొంటున్నవారికి స్వాగతం చెప్పారు.

జమ్ములో శ్రీ శశుపాల్ అరెస్టు

జమ్ము, డిసెంబర్ 1— అఖిల జమ్ము-కాశ్మీర్ చిన్న తరహా సమాఖ్య తాత్కాలిక ప్రధాన కార్యదర్శి శ్రీ శశుపాల్‌ను జమ్ము పోలీసులు జమ్ము-కాశ్మీర్ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం 1964 క్రింద నేడు అరెస్టు చేశారు.

మథురార్జీదేశాయ్‌పై విద్యార్థినులచే రాళ్ళ వర్షం

రాజ్‌కోట్, నవంబర్ 30— ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ నేడిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా విద్యార్థులు ఆయనపై రాళ్ళ వర్షం కురిపించి, బహిరంగ సభను రద్దు చేయించారు.

రాళ్ళ వర్షం కురిపించిన విద్యార్థులలో మహిళలు ఎక్కువగా వున్నారు. సెంట్రల్ స్కూల్స్ ట్యూషన్ ఫీజు హెచ్చింపుకు విరసన సూచకంగా వారు నేడీ ఆందోళన చేశారు.

వెనుకబడిన దేశాల అభివృద్ధి

ఇండియా, సోమాలియా ప్రధానుల సంయుక్త ప్రకటనలో వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 30— వెనుకబడిన దేశాల అభివృద్ధి పట్ల హేతుగా అంతర్జాతీయ కృషిని కేంద్రీకరించాలని సోమాలియా ప్రెసిడెంట్ షెర్మార్కె ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడొక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

వారంరోజులపాటు ఇండియాలో సోమాలియా ప్రెసిడెంట్ పర్యటన ముగింపు సందర్భంలో ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయరంగాలలో ఇండియా, సోమాలియాల మధ్య సంబంధాలు సంతృప్తికరంగా అభివృద్ధి చెందుతున్నట్టు ఉభయదేశాల నాయకులు పేర్కొన్నారు.

సోమాలియాకు ఇండియా సాంకేతిక ఆర్థిక సహకార కార్యక్రమాన్ని మరింతగా విస్తృతపరచాలని సోమాలియా ప్రెసిడెంట్ కోరారు.

ఉభయ దేశాల మధ్య సన్నిహిత సంబంధాలను మరింతగా అభివృద్ధిపరచుకోవాలని అన్నారు.

గాంధీజీ జీవితంతో సంబంధం వున్న 35 స్థలాలకు యాత్ర

కన్సెషన్ టిక్కెట్లు జారీకి రైల్వే బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబర్ 30 — గాంధీజీ జీవితంతో సంబంధంగల 35 ప్రదేశాలలో పర్యటనకు సంబంధించి గాంధీజీశతజయంత్యుత్సవ కాలంలో కన్సెషనల్ టిక్కెట్లను జారీచేయాలని రైల్వేబోర్డు నిర్ణయించింది.

గాంధీజీ శత జయంత్యుత్సవాల నిర్వహణ కమిటీతో సంప్రతించి నిర్ణయించిన ఈ 35 ప్రదేశాలలో విరంగామ్, రాజ్‌కోట్, పోరుబందర్, అహమ్మదాబాద్, వార్ధా, బర్దోలీ ఉన్నవి.

ఈ సర్క్యులర్ టూర్ టిక్కెట్లకు, మామూలు ధరలో 25 శాతం కన్సెషన్ ఇవ్వాలని రైల్వే బోర్డు నిర్ణయించింది. ఈ టిక్కెట్ల అమ్మకం నవంబర్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 30వ తేదీవరకు మాత్రమే జరుగుతుంది.

పందెపుకారు మిలటరీ ట్రక్కుతో ఢీ

న్యూఢిల్లీ, నవంబర్ 30— లండన్-సిడ్నీకారు పందెంలో పాల్గొన్న ఒక ఆస్ట్రేలియన్ నేడు తన కారుతో ఢిల్లీవైపుకు ప్రయాణిస్తుండగా ప్రమాదానికిలోనయ్యాడు. అతను నడుపుతున్న నంబరు 68 కారు, నేటి రాత్రి ఆరు గంటలకు పాటియాలాకు 12 మైళ్ళ దూరంలోవున్న రాజ్‌పురా సమీపంలో ఒక మిలిటరీ ట్రక్కుతో ఢీకొన్నది.

తీవ్రంగా గాయపడిన అతనిని పాటియాలా ఆసుపత్రిలో చేర్చారు.

దేశంలో బియ్యం ప్రత్తి కొరత

వనరులు అమర్చినట్టయితే రాష్ట్రం తీర్చగలదని హైదరాబాద్‌లో శ్రీ తిమ్మారెడ్డి హామీ

రైతులకు మూడువేల టన్నుల జింకురేకుల సరఫరాకు ఏర్పాట్లు

హైదరాబాద్, డిసెంబరు 1—

అవసరమైన వనరులను ఏర్పరచితే దేశంలో గల ప్రత్తి, బియ్యం లోటును ఆంధ్రప్రదేశ్ తీర్చగలదని రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి నేడిక్కడ రైతుల సమావేశంలో అన్నారు.

రైతు సమస్యలను సరిష్కరించాలంటే వారు సమాజంలో ఇతర వర్గాలకు వలెనే రైతులుకూడా మాటలలో ప్రదర్శనలు జరపాలని శ్రీ తిమ్మారెడ్డి ఉద్బోధించారు.

అయితే ఈ సలహా రైతులను రెచ్చగొట్టడానికి కాదని, దేశావసరాలను తీర్చడానికి అధికోత్పత్తిని చేయించేందుకేనని ఆయనవివరించారు.

సోయాబీన్స్ సూనెను దిగుమతి చేసుకొన్న పరిణంగా వేరుశెనగ సూనె ధర పడిపోవడం, ఇతర వస్తువుల విషయంలో వాటిల్లిన పరిణామాలను ప్రస్తావిస్తూ ఈదిగుమతి చేసుకొంటున్న వస్తువులలో కొన్ని తప్పనిసరిగా ఇండియాపై దుర్భరమవుతున్నాయా అన్న సంశయాన్నిగూడ ప్రకటించారు.

ఈ రైతు సంఘాలు అన్నవి అన్ని స్థాయిలలోనఏర్పడితే రైతులుచేసే ఆందోళన "అరణ్య రోదనం"కాదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

వ్యవసాయంలో నూతన విధానాలకు సిద్ధాంతాలకు రైతులు, రైతు సంఘాలు సహకరిస్తాయని ఆయన చెప్పారు.

ద్రాక్షపళ్ళు, మిర్చి, బెల్లం మున్నగు వాటికి సింహళంలో ఏమైనా గిరాకీవుంటుందేమో పరిశీలించేందుకు వ్యాపారులు ప్రతినిధి వర్గాన్ని సింహళం పంపే యోచన వున్నట్టు వ్యవసాయ మంత్రి వెల్లడిచేశారు.

రైతులకు జింకురేకులు సప్లయి

రైతులకు ఆయిల్ ఇంజన్ షెడ్లకు, పొగాకు గిడ్డంగులకు, బేరన్స్‌కు, పశువులకు మొదలైన వాటికి కావలసిన జింకు రేకులు సప్లయికి అగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్‌వారు మూడువేల టన్నుల జింకు రేకుల కోటాను సంపాదించారని శ్రీకాకుళం తుపాను బాధితులకు చెయ్యి టన్నుల రేకులు సప్లయి చేయవలసిందిగా వారిని కోరడం జరిగిందని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

చెరకుధర సమస్యను ప్రజలకు సుదీర్ఘం చేయడంలోను, కనీస ధర అంటూ ఒకటి నిర్ధారించాలని ప్రభుత్వానికి సవ్వడి చెప్పడంలోను చెరకును పండించే రైతులు చేసిన సంఘటిత కృషికి శ్రీ తిమ్మారెడ్డి అభినందనలు చెప్పారు.

ప్రభుత్వానికి, రైతులకు మధ్య తాను వహిస్తున్న సంధానకర్త పాత్రను వివరిస్తూ వ్యవసాయ సమస్యలను ప్రభుత్వదృష్టికి తీసుకొనిరావడంలో రైతుల సంఘటితకృషి మాత్రమే ప్రయోజనకారి అని శ్రీ తిమ్మారెడ్డి పేర్కొన్నారు.

పటిష్టమైన జిల్లా సంఘాలుగా ఏర్పడాలని ఆయన రైతు సంఘాలకు సలహా ఇచ్చారు.

ఈ రైతు సంఘాలు తమ వ్యవసాయ లాభక్షేమాలను కొందరి"విద్రోహక చర్యల" బారినుంచి రక్షించుకొనేందుకు ప్రతీప శక్తిని పెంచుకొనాలని కూడా ఆయన ఉద్బోధించారు.

రాజకీయేతరమైన రైతు సంఘాలు వ్యవసాయాన్ని నిజాయితీతో నమ్మేవారినందరినీ ఆకర్షించేటట్టు వుండాలని శ్రీ తిమ్మారెడ్డి చెప్పారు.

అధికారులు రైతులకు సహాయం చేయాలన్న కుతూహలంతో వున్నారని, రైతులు తమ సాధకబాధకాలను వారికి చెప్పుకొనాలని శ్రీ తిమ్మారెడ్డి సూచించారు.

హైదరాబాద్‌లో రెండు ట్రాన్స్‌మిటర్ల స్వాధీనం

ముగ్గురి అరెస్టు

హైదరాబాద్, డిసెంబర్ 1— నిన్న రాత్రి రెండు ట్రాన్స్మిటర్లను స్వాధీనం చేసుకొన్న తరువాత నేడు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.

ట్రాన్స్‌మిటర్లతోపాటుకొన్నివిడిభాగాలను కూడా స్వాధీనం చేసుకొనడం జరిగింది.

ట్రాన్స్‌మిటర్ల ప్రసారశక్తి అతిస్వల్పమని, అందుచేత రాజకీయ విధానాలను, లేదా గూఢచారి చర్యలను శంకించడం లేదని పోలీసువర్గాల ద్వారా తెలియవచ్చింది.

చిరంజీవి అనేవారి నుంచి వాటిని ఒక స్థానిక బ్యాంకరు కొనుగోలు చేశాడు. విడిభాగాల కింద విక్రయించడానికి ఉద్దేశించాడు. రీజనల్ లేబరేటరీలో ఇటీవల వేలంలో వీటిని కొనుగోలుచేయడం జరిగింది.

టైర్ల వ్యాపారంలో మోసం : అంతర్ రాష్ట్ర ముఠా పట్టివేత

హైదరాబాద్‌లో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 1— సైకిళ్ళు, రిక్షా టైర్లకు సంబంధించిన మోసపు వ్యాపారస్థుల ముఠా ఒకటి పట్టుబడినట్టు విజిలెన్స్ సూపరింటెండెంట్ శ్రీ టి. గురువారావు చెప్పాడు.

ఈ ముఠా శాఖలు ఇతర రాష్ట్రాలలో కూడా వ్యాపించి వున్నాయట.

నగరంలోని ఇద్దరు వ్యాపారస్థులలో సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 18 మందిని అరెస్టుచేసి 6,605 టైర్లను పట్టుకొన్నట్టు, వాటిలో చాలా వరకు మార్కెట్టులో మంచి గిరాకీవున్న కంపెనికి చెందినవని తెలుస్తున్నది.

కొంతకాలం జిల్లాలో సైకిల్ టైర్ల కొరతగా వున్నదని రిక్షా యజమానులు, సైకిలు దుకాణాల యజమానుల సంఘాల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి.

ఈ సరకులపై బ్లాక్ మార్కెటింగ్ అరికట్టేందుకు చట్టం ఏమీ లేనందువలన ఈ దొంగ వ్యాపారం ఇటీవల బాగా పెరిగిపోయింది.

విజిలెన్స్ అధికారులు ఇటీవల టైర్ల అమ్మేవారి దుకాణాలపై ఆకస్మిక దాడులు జరుపగా వివిధోపయోగదారుల అమ్మకానికి వివియుక్తమైన టైర్లను ఇక్కడ కొందరు వ్యాపారస్థులకు అమ్ముతున్నట్టు తెలియవచ్చింది. వారి సరకులను విజిలెన్స్ అధికారులు పట్టుకొన్నారు.

జిల్లాలోను, ఇక్కడా ఈ ముఠా పని చేస్తున్న తీరు తూ హాలకరంగా వుంటుంది.

జిల్లాలో డీలర్ల అమ్మకాలన్నీ అకౌంటు పుస్తకాలలోను, కల్పితాలైన కంపెనీల పేర్లతోను జరుపుతూవుంటారు.

సరకులు వచ్చిన రోజునే వాటిని అమ్మేసినట్టు బిల్లు పుస్తకాలలో చూపించిన సందర్భాలు అనేకం వున్నాయి. మరికొన్ని సందర్భాలలో సరకుల తరుగుదల, పెరుగుదల వున్నాయి. మరికొందరి దగ్గర అసలు రికార్డు పుస్తకాలే లేవు.

ఇక ఇక్కడ డీలర్లలో కొందరు ఆగ్రా, ఢిల్లీవంటి నగరాలకు సరకులను పంపుతూవుంటారు.

అంతర్-రాష్ట్ర వ్యాపారస్థులు తరచు ఇక్కడకువచ్చి గిరాకీగా వున్న సరకులను బ్లాక్ మార్కెట్‌లో కొని తమతో తీసుకొని పోతారు.

రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సంఘాలు ఇచ్చిన వాఙ్మూలాలను గురించి ఈ మోసం జిల్లాలో పెద్దపెట్టున టైర్ల కొరతను సృష్టించింది.

ఈ పట్టుబడిన టైర్లను సూపరింటెండెంట్ ద్వారాను, సహకార సంఘాల ద్వారాను వినియోగదారులకు అమ్మకానికి సప్లయి చేయబడతాయి.

'మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెసు గెలుపు సాధ్యంకాదు'

శ్రీ మధులిమాయే జోస్యం

బొంబాయి, డిసెంబర్ 1— మధ్యంతర ఎన్నికలు జరిగే నాలుగు రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలోను కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయజాలదని పార్లమెంటులోని ఎస్. ఎస్. పి. సభ్యుడు శ్రీ మధులిమాయే పేర్కొన్నాడు.

ఇక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఆయన ఏ పార్టీకి ప్రభుత్వం ఏర్పాటు చేయగల మెజారిటీ రాదని, అయితే పెక్కు చోట్ల ప్రతిపక్ష యునైటెడ్ ఫ్రంట్ గెలిచే అవకాశం వున్నదని ఆయన అన్నాడు.

ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయమని. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడగలదని ఆయన చెప్పాడు.

నాగభూమిలో కాల్పుల విరమణ పొడిగింపు

కోహిమా, నవంబర్ 30— నేటి అర్ధరాత్రితో ముగియవలసిన కాల్పుల విరమణను మరొక నెల రోజులపాటు పొడిగించారు.

పెట్రోల్ పన్ను హెచ్చింపు ప్రతిపాదన

(1వ పేజీ తరువాయి)

తనకు కేటాయించిన మొత్తంలో వివిధ భాగాలను పంపకం చేసుకోవాల్సి వుంటుందని, కాని, వ్యయాన్ని తగ్గించడానికి, రిక్రియేషన్ తంపెటడం మూలంగా మొదటగా రోడ్లు దెబ్బతింటాయని ఆయన చెప్పాడు. గత మూడు సంవత్సరాలలోను రహదారులకు తక్కువ కేటాయించినందుకు మంత్రి తన విచారాన్ని వ్యక్తపరిచారు. ఇందుమూలంగా రోడ్డు కార్మికులను, అందుకు సంబంధించిన వారందరికి దెబ్బతగులు తుందన్నాడు.

అక్సైజు పన్నును పునరుద్ధరించాలని కొన్ని రాష్ట్రాలు నిర్ణయించుకోవడం పట్ల ఆయన విచారం వెలిబుచ్చి, రాష్ట్ర ప్రభుత్వాలలో ఈ విషయాన్ని గురించి చర్చించగలనని ఆయన అన్నాడు.

తరువాత ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, తమ హద్దులలో గల కేంద్ర ఆస్తులపై పన్ను విధించే అధికారం మునిసిపాలిటీలకు ఉండాలని, మునిసిపాలిటీల అభివృద్ధికి ఇది ఎంతైనా తోడ్పడగలదని చెప్పాడు.

అనేక మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా లేదని, కేంద్ర ఆస్తులపై పన్ను విధించే అధికారం వాటికి ఇవ్వాలని తాను చేసిన సూచన న్యాయమైనదని, సహేతుకమైనదని, ఆచరణ సాధ్యమైనదని చెప్పాడు. విశాఖపట్నం ప్రాముఖ్యం పెరుగుతున్న దృష్ట్యా విశాఖపట్నం మునిసిపాలిటీ సమస్యలను వారు అర్థం చేసుకొని, పరిష్కరించడానికి పూనుకోవాలన్నాడు.

ప్రతిదానికి కేంద్రానిదుటు రాష్ట్ర నిదులు కావాలని కోరే దోరణిని ఆయన విరసించారు. వివిధ స్థాయిలలో పున్న అధికారులు తమ విధులను ఎలా నిర్వర్తించాలి అనేది ముఖ్యమని, దేశంలోని వనరులను సక్రమంగా వినియోగించుకోవడం ప్రధాన సమస్య అని, ఇప్పుడు ఆ సమస్యపై వివాదాన్ని తాను లేవనెత్తనని, కాని, తగిన సమయంలో, తగిన స్థలంలో ఆ సమస్యను తప్పకుండా లేవనెత్తుతానని ఆయన చెప్పారు.

మోటారుబండ్ల మీద ప్రస్తుతంవున్న పన్నులను తగ్గించేదీలేదని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు. టూరిస్టుబస్సులకు యిచ్చిన రాయితీలను పునఃపరిశీలన జరుపుతామని, బస్సురూట్లను పేరం వేయడానికి తాను వ్యతిరేకమని ముఖ్యమంత్రి చెప్పారు.

మోటారు యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. రామబ్రహ్మం తన ప్రసంగంలో, మోటారు యజమానుల కోర్కెలను వివరించారు.

అహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. వి. రామదాసు ప్రతినిధులను స్వాగతం చెప్పారు.

ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ సాగి సూర్యనారాయణరాజు, పార్లమెంటు సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథం కూడా ప్రసంగించారు.

శ్రీ పాపనాశం శివన్‌కు బొంబాయిలో సన్మానం

బొంబాయి, డిసెంబరు 1— ప్రఖ్యాత సంగీత విద్వాంసులు, స్వరమేళకర్త, 78 ఏండ్లు పైబడిన శ్రీ పాపనాశం శివన్‌కు మొన్నరాత్రి ఇక్కడ షణ్ముఖానంద హాలులో ఘనసన్మానం జరిగింది.

సంగీతానికి ఆయన చేసిన సేవను ఉగ్గడిస్తూ కళాప్రదర్శిక జాతీయ కేంద్రం డైరెక్టర్ వి. కె. నారాయణ మీనన్

చిలకలూరిపేట అభివృద్ధి పథకాలకు లక్ష రూపాయలు

1969-70 సంవత్సరం బడ్జెట్‌లో పురపాలక సంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) చిలకలూరిపేట, డిసెంబరు 1— రోడ్లు, కల్వర్టులు, ఇతర పబ్లిక్ వర్క్సుకు లక్ష రూపాయలు ఖర్చుపెట్టాలని చిలకలూరిపేట పురపాలక సంఘం నిశ్చయించింది.

ఇటీవల చిలకలూరిపేట పురపాలక సంఘం సమావేశమై 1968-69 వ సంవత్సరపు రివైజ్డ్ ఎస్టిమేట్లను: 1969 70 బడ్జెట్ అంచనాలను ఏకగ్రీవంగా కొన్ని మార్పులతో ఆమోదించింది.

పురపాలక సంఘం చైర్మన్ శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

బడ్జెట్‌ను కౌన్సిలరీ కార్యదర్శి శ్రీ వి. వి. కృష్ణయ్య సమర్పించారు. కార్యవర్గం కొన్ని మార్పులను సూచించింది.

రెండు లక్షల 14 వేల 212 రూపాయల బ్యాలెన్స్‌తో 1969-70 సంవత్సరం ప్రారంభమై 85 వేల 192 తో ముగుస్తుంది మొత్తం రాబడి 8 లక్షల 24 వేల 245 వుంటుందని అంచనా.

స్త్రీవర్గ కాలని, స్వతంత్ర మైదానంవద్ద దుకాణాలు, కౌన్సిలు హాలు కట్టాలని ప్రతిపాదించబడింది.

నిరంతర దుర్భిక్షంతో బాధలకు గురి అవుతున్నందువలన పట్టణంలో మంచినీటి బావులకుదనంభారీగాఖర్చుపెట్టడంజరిగిందని అందువలన రిం పంపత్సరం పొదుపు దాగా పాటించాలని సెక్రటరీ అభిప్రాయపడ్డారు.

పట్టణం మంచినీటి వసతికి రూపొందించదలచిన సమగ్రమైన పథకానికి ప్రారంభంగా ముందు చిన్న పథకాన్ని ప్రారంభించడానికి బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది.

ఈ భారీ పథకం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

సంచిలో శవం కేసు

కైకలూరు కోర్టులో విచారణ ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, డిసెంబరు 1— ఇటీవల కైకలూరు ఆకివీడుమధ్య ఉప్పుసంచిలో దొరికిన కిన్నెర సంచిలో శవం కేసు ప్రస్తుతం కైకలూరుకోర్టులో నడుస్తున్నది.

ఈ కేసును గుడివాడ పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. ఆంజనేయులు పరిశోధించారు. మచిలీపట్టణం ఎ. ఎ. ఎ. గ్రేడ్ ఒకటి శ్రీ కె. వి. రామయ్యకు ఆయన ప్రాసిక్యూషన్‌లో సహాయపడుతున్నారు.

హతుడు పెరికీడు వంతెనకు చెందిన అల్లి నారాయణరావు తన సోదరుని బావ అయిన అల్లాకోటం నాయునిచే అక్రమంగా తెల్లకాగితాలపై సంతకం చేయించి గుడివాడ కాపరేటివ్ అర్బన్ బ్యాంకు నుంచి 915 రూపాయలు తీసుకుని స్వతంత్ర పార్టీ ఎన్నికల ప్రచారంకొసం కాపలో కోటం నాయునితో వెళ్ళినవి తెలుస్తున్నవి.

హతుని ప్రవర్తనకు విసిగి పోలీసులు అడ్డుగా చేశారని, అందువలన అతను తన వద్దవున్న సొమ్మును కోటమ నాయునికి ఇచ్చి పెరికీపాడు వంతెన వద్ద వున్న తన ఉప్పుడు కర్రెను ఇవ్వమని చెప్పాడట.

మూడురోజుల తర్వాత ఈ మోసాన్ని కోటమనాయుడు గ్రహించి నలుగురు సహాయంతో, పెరికీపాడులో వున్న హతుని చేతులకోసం కొట్టి కాలువ గుడివాడకు తీసుకొని పోయారని అంటున్నారు.

వీరవల్లి పోలీసు సేషన్‌లో ఎత్తుకొని పోయిన కేసు ఒకటి రిజిస్టరైంది.

అనంతరం దర్యాప్తులో కైకలూరు, ఆకివీడు మధ్యలో ఉప్పుచేపలో సంచిలో శవం దొరికిందట.

ఆ సాయంత్రమే కేసు రిజిస్టరైంది. కేసు కైకలూరు కోర్టులో విచారణలోవుంది.

బెల్లంధర తరుగుదలపై రాష్ట్ర వ్యవసాయ మంత్రికి వర్తకుల వివరణ

హైదరాబాద్, డిసెంబర్ 1— రాష్ట్రంలో బెల్లం ధరలు తగ్గిపోయినందువలన అనంతర ఏర్పడిన వ్యవసాయ మంత్రికి ఇటీవల అనకాపల్లి వర్తక సంఘం, తాడేపల్లి వర్తక సంఘం, విశాఖ బెల్లం ఉత్పత్తిదారుల సంఘంవారు, చిత్తూరు తెలంగాణా ప్రాంతీయ సంఘాలవారు వివరించారు.

రాష్ట్రంలోని బెల్లం ఉత్పత్తిదారులందరు సమావేశమై అన్ని ఇబ్బందులను పరిష్కరించుకొనడానికి చర్యలు జరపాలని మంత్రి శ్రీ తిమ్మారెడ్డి అన్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్రం బెల్లం ఉత్పత్తిదారుల సమావేశం డిసెంబరు నాలుగున జరుగుతుందట.

కడపలో "భూతాలు"

కడప, డిసెంబర్ 1—భూత ప్రేతాలు నివాస గృహాలలో ప్రవేశించి హాని కలిగిస్తాయనే భయంతో కడప పట్టణంలోని పలు ప్రాంతాలలో ప్రజలు తమ ఇళ్ల ద్వారాలు, గోడలపై తిరు నామాలను చిత్రీకరిస్తున్నారు.

ప్రేతాత్మలు ఎప్పుడు వస్తాయో తెలియదని, వాటి బారినుంచి రక్షించుకొనడానికి తాము ఈ విధంగా చేస్తున్నామని వారు తెలిపారు.

తిరునామం పవిత్రత గురించి తమకు తెలియనప్పటికి ఎవరో అజ్ఞాత వ్యక్తులు తమ ఇండ్ల ద్వారాలపై తిరునామాలను వ్రాస్తున్నారని కొంతమంది తెలియజేశారు.

"పూలమాలలు వద్దు, నూలుదండలు చాలు"

పెడన సన్మాన సభలో కృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, డిసెంబరు 1— కృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగా ఎన్నికయిన శాసనసభ్యులు శ్రీ రేపాల బుచ్చి రామశేషయ్యశ్రేష్ఠిని పెడన ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యాన శ్రీ కొల్లూరి వుల్లయ్య ధర్మసత్రంలో సన్మానించారు.

సభకు ప్రముఖ వాణిజ్యవేత్త శ్రీ జి. వి. గున్నయ్యశెట్టి అధ్యక్షత వహిస్తూ, పెడనలో శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని నిర్మించడానికి పూనుకున్నందుకు పెడన ఆర్యవైశ్య సంఘాన్ని అభినందించారు. శ్రీ శ్రేష్ఠి బహుముఖ ప్రజ్ఞను అయనవర్ణించి, వ్యాపారులు తట్టాలవల్ల పడుతున్న దారలను వివరించి, శ్రీ శ్రేష్ఠి తట్టాలను నవరించే కృషికి తోడ్పడవలెనని కోరారు.

సంఘం కార్యదర్శి శ్రీ కొల్లూరి శ్రీనివాసరావు స్వాగతం పలికారు. సంయుక్త కార్యదర్శి శ్రీ కొత్త వెంకటరత్నం శ్రీ శ్రేష్ఠికి సన్మానపత్రం చదివి, నూతన వస్త్రాలను బహూకరించారు. వివిధ కాంగ్రెసు, వర్తక, వాణిజ్య సంఘాల తరపున శ్రీ శ్రేష్ఠిని పూలమాలాలంకృతుని చేశారు.

బందరు పట్టణ కాంగ్రెసు సంఘం అధ్యక్షులు శ్రీ నాయుడునాగేశ్వరరావు జిల్లా కాంగ్రెసుసంఘంకార్యదర్శి శ్రీఎం.జి ఎం బాదరల్లిభాన్, శ్రీ వెలిశెళ్ళ వెంకటేశ్వరరావు, శ్రీతుమ్మల వీరరాఘవరావు, శ్రీ బుచ్చి రామశేషయ్య, శ్రేష్ఠి వీరాంజనేయత్వం, కార్యదక్షతను, గాంధేయ సూత్ర ప్రచార కార్యకర్తగా ఆయన చేసిన సేవలను కొనియాడారు.

శ్రీ శ్రేష్ఠి తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలను తెలుపుతూ, తమకు ఎవరూ పూలదండలను వేయొద్దని, నూలు దండలను మాత్రమే ఇకనుంచి స్వీకరించాలనని వెల్లడించారు.

గాంధీ జయంత్యుత్సవం సందర్భంగా హరిజనవాడలో సహపంక్తి భోజన కార్యక్రమంకింద సమావేశంలో రూపొందించిన మేరకు చిమ్మపు బస్తాలను కొందరు విరాళంగా ప్రకటించారు.

పెడన కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ నాంచారయ్య తమ సాధకబాధకాలను వివరిస్తూ ప్రసంగించారు.

డాక్టరు యేజళ్ళ శ్రీరాములు చౌదరి పశు వైద్య సేవలు

ఆయన వర్ధంతి సభలో వక్తల ప్రస్తుతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, డిసెంబరు 1 — "అభినవ సహదేవ" డాక్టరు యేజళ్ళ శ్రీ రాములు చౌదరి తొమ్మిదవ వర్ధంత్యుత్సవం మొన్న ఇక్కడి నరసారావుపేట పెద్ద అయినకుమారులు విశ్వహిస్తున్న ఎకు వైద్య కళాశాల ఆవరణంలో జరిగినది. సభకు శ్రీ కన్నెగంటి జగ్గయ్య అధ్యక్షతవహించారు. శ్రీ యేజళ్ళ రత్నగిరిరావు స్వాగతం పలికారు.

డాక్టరు దిగువ రిపుల్లయ్య ప్రసంగిస్తూ, శ్రీరాములు చౌదరి రైతు బాంధవుడని. ఆయుర్వేద సిద్ధాంతం ప్రకారంపశువైద్యం ద్వారా రైతు లకు కాకి ఎంతో సేవ చేసిన మహనీయుడని, ఇటువంటిసంస్థలకు ఆర్థిక సహాయం చేయడం అవసరమని అభిప్రాయపడినారు.

శ్రీ తలశిల వెంకట్రామయ్య ప్రసంగిస్తూ, చౌదరిగారు తమ జీవితాన్ని పశువైద్యానికి అంకితం చేసి దేశానికి సేవ చేశారని, సుమారు ఆరు వందల మందికి పశువైద్యాన్ని నేర్పారని అన్నారు.

శ్రీ వేగేశ్న వెంకట్రాజు, శ్రీ దాదిశెట్టి వెంకట్రామయ్య కూడా సభలో మాట్లాడారు.

కంభంపాడుకు విద్యుచ్ఛక్తి సౌకర్యం

కంభంపాడు, డిసెంబరు 1 — కృష్ణా జిల్లా నందిగామ సమితికి చెందిన కంభంపాడు పంచాయతీకి ఇటీవల జిల్లాకాంగ్రెసు అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీరేపాల బుచ్చి రామశేషయ్య శ్రేష్ఠి విద్యుద్శక్తి పథకానికి ప్రారంభోత్సవం చేశారు.

వీధి దీపాలకు ప్రారంభోత్సవం జరిపిన డివిజనల్ ఇంజనీరు శ్రీ బసవరాజు మాట్లాడుతూ, గ్రామీణ శ్రమదాన విద్యుద్శక్తి పథకంకింద 15 గ్రామాలకు విద్యుద్శక్తి లభించినదని, 97 వైపు నెట్లకు, 213 ఇండ్లకు, 247 వీధి దీపాలకు విద్యుద్శక్తి సౌకర్యం కలిగినదని తెలిపారు.

లొచాల పంచాయతీ సర్పంచ్ శ్రీ బండారు సత్యమూర్తి స్వాగతం పలికారు.

హరిజనవాడకు కూడా విద్యుద్దీపాలను ఇవ్వవలసినదిగా కోరుతూ హరిజనుల పక్షాన శ్రీ సుదర్శనం వినతి పత్రాన్ని సమర్పించారు.

సభకు సమితి వైస్ - ప్రెసిడెంటు శ్రీ ఉండెమొదలు నాగభూషణం అధ్యక్షత వహించారు.

శ్రీ కస్తల ఉమామహేశ్వరరావు వక్తలు ప్రసంగించారు.

శ్రీ చామర్తి వీరభద్రరావు వందన సమర్పణం చేశారు.



విజయవాడలో శ్రీ మరుపిళ్ళ చిట్టి 70వ జన్మదినోత్సవ సందర్భంలో చిత్రం. మంత్రి శ్రీ చెంచురామానాయుడును కూడా ఫొటోలో చూడవచ్చు

బందరులో రోడ్లదుస్థితి

పారులు పడుతున్న ఇబ్బందులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, డిసెంబరు 1—కొత్త పైపుల నిర్మాణంకోసం గొల్లాడు అమ్మోడానికి తాడు రోడ్లు, పెటల్‌రోడ్లను పగుళగొట్టి అవి పూడ్చకుండా అలా వదిలివేయడంవల్ల వాహనరహదారులన్నీ గోతులు పడిపోయి దాలకాలంగా వాహనాలను ఇబ్బంది పెడుతున్నాయి.

మొన్న వచ్చిన తుపాను ఫలితంగా ఆ రోడ్లన్నీ విపరీతంగా గండ్లుపడి ప్రజలు వాహనాలు నడపడానికి వీలులేకుండా తయారయ్యాయి.

రోడ్ల మీద గోతులు పూడ్చడానికి పురపాలక సంఘం డబ్బు కేటాయించినా, ఇంతవరకు పూడ్చని కారణంగా ప్రజలు అనేక విధాల ఇబ్బందులకు గురికావలసి వస్తున్నది.

శివగంగ మురుగు కాల్వ

బందరు, డిసెంబరు 1— జాతీయ సేవా సంఘం, గాంధీతత్వ సమితి అధ్యక్షులు శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రి నేడొక ప్రకటనలో ఈ కింది విధంగా విజ్ఞప్తి చేశారు:

"బందరు శివగంగ మురుగు కాల్వను ఇంతవరకు మరమ్మతు చేయనందువల్ల వేలాది ఎకరాల పంటభూములు, బందరు పట్టణంలో పడమరభాగం జలమయమై ప్రజలకు అశేష నష్టం కలుగుతున్నది. బందరు శ్మశానవాటికలు, ఆ ప్రాంతంలోని విద్యాసంస్థలు నీటిమయ మవుతున్నాయి. ప్రజలు, రైతులు, విద్యార్థులు అనేక నష్టాలకు, బాధలకు గురవుతున్నారు. ఆ శివగంగ మురుగుకాల్వను సత్వరమే మరమ్మతు చేయించి ప్రజల సౌకర్యాలకు తోడ్పడగలరని ఆశిస్తున్నాను.

"బాధితులైన పట్టణవాసులు, ముప్పుకు గురయిన వేలాది ఎకరాల రైతులు దాన్యాలిలపుచేసి శివగంగ మురుగుకాల్వను మరమ్మతు చేయవలసినదిగా కోరినప్పటికి అధికారులు అనుకూలత వ్యక్తపరచనందున సమస్య తీవ్రత ప్రభుత్వం దృష్టికి తేవడానికి విరవదికంగా పౌర సత్యాగ్రహాన్ని కొనసాగిస్తున్నాను."

హైస్కూలులో పాలరాతి సరస్వతీ విగ్రహ మండపం

బందరు, డిసెంబరు 1 — స్థానిక హిందు కళాశాల హయ్యరు సెకండరీ స్కూల్‌లో పదివేల రూపాయల వ్యయంతో పాలరాతి సరస్వతీ విగ్రహం మండపాన్ని నిర్మిస్తున్నారు. దీని నిర్మాణానికి ఉపాధ్యాయులు, పూర్వ, ప్రస్తుత విద్యార్థులు కృషి చేస్తున్నారు. వచ్చే జనవరి 17 వ తేదీన పాఠశాల సంస్థాపకదినోత్సవంసందర్భంగా దీనిని ప్రారంభిస్తారు. అరోజునే పూర్వ విద్యార్థి సంఘం కూడా ఏర్పడనున్నది.

ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేయవలసినదిగా పూర్వ విద్యార్థులకు. అభిమానులకు ప్రధానోపాధ్యాయులు శ్రీ అడ్డేపల్లి లక్ష్మణస్వామి విజ్ఞప్తిచేశారు.

జిల్లా అభివృద్ధి మండలి

బందరు, డిసెంబరు 1 — కృష్ణాజిల్లా అభివృద్ధి మండలి సమావేశం బందరు పంచాయతీ సమితిలో మొన్న సమితి ప్రెసిడెంటు శ్రీ బూరగడ్డ వాయు నందనరావు అధ్యక్షతన జరిగినది. మండలి అధ్యక్షుని స్థానే జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ బి. రామారావు ప్రాతినిధ్యం వహించారు. ఏడిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, పరిషత్తు సెక్రటరీ శ్రీ ఆర్. వి. వైద్యనాథ అయ్యర్ సమావేశానికి హాజరయారు.

సమితి సభ్యులు శ్రీయుతులు మెట్ల వీరయ్య, తలపల హనుమంతరావు, కొల్లిపర హనుమంతరావు, తుమ్మలగుంట నాగభూషణరావు, బత్తిన వెంకట వాంచారయ్య, బి. హెచ్. మార్కండేయులు తమగ్రామాలకు, సమితికి సంబంధించిన వివిధ సమస్యలను వివరించారు.

ములకదెబ్బ

బందరు, డిసెంబరు 1— కృష్ణాజిల్లా భారత్ సేవక్‌సమాజ్ మాజీ అధ్యక్షులు శ్రీ తూమాటి కోటేశ్వరరావు, కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కోనూరు సోమేశ్వరరావు కలసి అభివృద్ధివల్ల నష్టపోయిన బందరు, దివి తాలూకా ప్రాంతాలను పర్యటించి ఈ కింది సంయుక్త ప్రకటన చేశారు:

"బందరు తాలూకాలో చాలా గ్రామాలలో వరిపైరు పూర్తిగా మునిగి ఇంత వరకు పెడన, బంటుమిల్లి ఏరియా గ్రామాలలో పొలాలపైన నీరు ప్రవహిస్తున్నది. దివి తాలూకాలో మాజేరు నుంచి అయినంపూడివరకు వల్లపు గ్రామాన్నిటా పైరు పూర్తిగా మునిగిపోయాయి. మురుగు పారుదల వసతి లేకపోవడంవల్ల నీరు పొలాలలో నిలువ వుండి తయారై, కోసి ఏనలిమీద వున్న వంటను నాశనం చేసినది.

'ఇప్పు పోయిన వారికి తిరిగి వాటిని వెంటనే కట్టుకోవడానికి తగు ఆర్థిక సహాయం చేయవలసివున్నది. పంట నష్టపోయిన రైతులకు శిస్తు రెమిషన్ ప్రకటించి దాన్యాలీటిని ఇవ్వాలి.

"రైతులకు ఋణ సౌకర్యాలు, మేలు రకం విత్తనాలు, ఎరువులను విరివిగా అందేటట్టు చూడాలి మురుగు పారుదల సౌకర్యాల అభివృద్ధికి కృషి సల్పి ఇప్పుడు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించాలి."

బందరులో ఎల్. ఐ. సి. సిబ్బంది ఉద్యమం

కార్మిక సంఘాల మద్దతు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మచిలీపట్నం, డిసెంబరు 1— స్థానిక బ్యాంకు ఉద్యోగులు, రాష్ట్రోద్యోగులు, మెడికల్, ఆంధ్రసైంటిఫిక్, హోస్టల్ లెక్చరర్ ఉద్యోగులు మొదలుగాగల కార్మిక సంస్థల ప్రతినిధులు ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్. మచిలీపట్నం డివిజను ఆఫీసులో ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ జి. వి. సుబ్బరాయశాస్త్రి అధ్యక్షతన సమావేశమై డిసెంబరు 5 వ తేదీన జీవిత భీమా సంస్థలో 3, 4 తరగతుల ఉద్యోగులు ప్రారంభించనున్న నిరవధిక సమ్మెను గురించి చర్చించారు. ఈ సమావేశం దిగువ తీర్మానాన్ని ఆమోదించింది:

"దేశవ్యాపకంగా ప్రజలు నిరసిస్తున్నప్పటికి, జీవితభీమా సంస్థవారు అటోమేషన్ పథకాన్ని అమలుపరచడంపెట్టడం విచారాన్ని, ఆందోళనను కలుగజేస్తున్నది. ప్రజాభిప్రాయాన్ని, మూడు విరసన సమ్మెలు చేసిన ఉద్యోగుల వ్యతిరేకతను గుర్తించడకపోవడమే కాకుండా జీవితభీమా సంస్థ యాజమాన్యం యూనియన్ కార్యకర్తలను అకారణ శిక్షకు గురిచేయడానికి ప్రయత్నిస్తున్నది.

అటోమేషనువల్ల ప్రస్తుత ఉద్యోగులు ఉద్యోగాల నుంచి తీసివేయబడతారనే సత్యం కలకత్తాలోని విదేశీ సూనె కంపెనీలలో వి అనుభవం ఋజువు చేస్తున్నది. నిరుద్యోగ సమస్య మహమ్మారిలా పీడిస్తున్న ఈ దేశంలో అటోమేషన్ ఆ సమస్యను మరింత తీవ్రతరం చేయడమేకాక, యజమానులకు లాభాలను పెంచి శ్రామిక ప్రజల కష్టాలను మరింత పెంచుతుంది.

"పబ్లిక్ రంగంలోని తోటి సంస్థలలో పలే జీతాలను పెంచమని ఉద్యోగులుచేసిన కనీస కోర్కెను ఎల్. ఐ. సి. తిరస్కరించింది. జీవిత భీమా సంస్థవారి అక్రమ విధానాలు పరిశ్రమలో విషమపరిస్థితి ఏర్పరచినవి. తమ న్యాయమైన కోర్కెల సాధనకై ఉద్యోగులు గత్యంతరం లేక, డిసెంబరు 5 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నారు. ఎల్.ఐ.సి ఉద్యోగుల సకారణయుత పోరాటంలో మా పూర్తి సహకారమిస్తూ, ప్రజలందరిని ఉద్యోగులపట్ల సానుభూతి ప్రదర్శించి, వారికి సహాయాన్నందచేయవలసిందిగా కోరుతున్నాము.

ఎల్.ఐ.సి. యాజమాన్యం సానుభూతి రహితమైనవైఖరిని విడనాడి, ఉద్యోగులతో సమరసభావంతో సమస్యల పరిష్కారానికి ప్రయత్నించి, పరిశ్రమలో ఏర్పడబోయే విషమ పరిస్థితిని తప్పించవలసిందిగా కోరుతున్నాము."

ఆకివీడు పంచాయతీకి సభ్యుని ఎన్నిక

ఆకివీడు, డిసెంబరు 1— స్థానిక పంచాయతీ సభ్యులు శ్రీ గమిడి చినసుబ్బారావు గుండె పోటుతో మరణించిన కారణంగా ఆ వార్డుకు శ్రీ చిననుబ్బారావు భార్య శ్రీమతి గమిడి కనకరత్నమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు ఎన్నికల అధికారి, పంచాయతీల విస్తరణాధికారి శ్రీ డి. వి. రాజు తెలియజేశారు.

ఏలూరులో సిటీ బస్సుల ఆవశ్యకత

ప్రయాణీకుల సంక్షేమ సంఘం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, డిసెంబరు 1— పట్టణ ప్రయాణీకుల సంక్షేమ సంఘంవారు మొన్న ప్రెసిడెంటు శ్రీ ములకల దేవేంద్రరావు అధ్యక్షతన సమావేశమై ఆర్. టి. సి. బస్సుస్టాండును త్వరితగతిన నిర్మించవలెనని తాము చేసిన ఆందోళన ఫలితంగా తగు చర్యలు తీసుకున్నందుకు ఆర్.టి.సి. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించారు.

ఏలూరు మీదుగా వెళ్ళే రాత్రి సర్వీసు బస్సులలో ఏలూరులో రిజర్వేషన్ చేసుకొని ప్రయాణం చేయడానికి వీలుగా తగు ఏర్పాట్లు చేయవలెనని వీరు మరొక తీర్మానంలో పేర్కొన్నారు.

ఏలూరు చుట్టుప్రక్కల అయిదు మైళ్ళలో వున్న పట్టూరు, బాదవల్లి, శివారపుపేట, కొత్తూరు మొదలయిన గ్రామాలకు సిటీ బస్సు సర్వీసును ప్రారంభించవలెనని వీరు సూచించారు.

ఆర్. టి. సి. బస్సులలో శుభ్రత కానరావడంలేదని. బస్సు బయలుదేరేటప్పుడు, ఎక్కువసేపు ఆగిన ముఖ్య ప్రదేశాలలోను బస్సులను శుభ్రపరచడానికి ఎక్కువ శ్రద్ధ వహించవలెనని వారు విజ్ఞప్తి చేశారు.

నందిగామలో బెయిల్‌తో ముద్దాయిల విడుదల

నందిగామ డిసెంబరు 1—శ్రీ కాకాని రామమోహనరావుపట్ల గతనెల 16 వ తేదీన జరిగిన దౌర్జన్యం కేసులోని కంచికచెర్ల సమితి అధ్యక్షులు శ్రీ చింతా వెంకటేశ్వరుడుతో సహా అరుగురు ముద్దాయిలకు కృష్ణాజిల్లా డి శ్రీ వి. ఎస్. అనంత మొన్న బెయిల్ ఇచ్చారు.

నందిగామ పంచాయతీ లిమిట్స్‌లోనే ముద్దాయిలు ఉండేటట్టు డివిజన్‌ను ఆ బెయిల్ ఆర్డరులో పేర్కొన్నారు.

కేతవీరునిపాడు మాజీ సర్పంచ్ శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావును, ముప్పాళ్ళ సర్పంచ్ శ్రీ నల్లాని వెంకటరావును, మరొకరికి బెయిల్ ఇవ్వలేదు.

ఆకాశవాణి

మంగళవారం డిసెంబరు 3

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం. సుప్రభాతం 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పాలంపనులు, 7.00 తెలుగులో వార్తలు, 7.45 సంగీత శిక్షణ, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్యక్రమాల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 2.15 స్త్రీల కార్యక్రమం. 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.30 కల్పలత 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటనీతులు, 7.45 రేడియో వార్తావాహిని, 8.00 లలిత సంగీతం, 8.30 ఢిల్లీ నుంచి రిలే, 8.40 సారంగ సంగీతం 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 9.30 హైదరాబాద్ వరె 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణ మన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

4054 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 విజయవాడ వరె, 7.45 సంకీర్తనం, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 వనితావాణి, 1.30 ఆంగ్లంలోవార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులోవార్తలు, సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్య ప్రకటనలు, విరామసంగీతం, 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 డా॥రాజేం ద్రప్రసాద్, 7.30 చిత్రసీమ, 7.45 వార్తావాహిని, 8.00 మీరు కోరిన పాటలు, 9.00 ఆంగ్లంలోవార్తలు, 9.15 ఢిల్లీనుంచిరిలే, 9.30 భక్తి సంగీతం 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.40 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

283 మీ (1060 కిలోహెర్జ్)

మ॥ 2.00 కార్యక్రమ వివరణ, 2.30 స్త్రీల కార్యక్రమం, 3.00 మరాటి కార్యక్రమము, 3.40 మొహమ్మద్ జైనుల్ హస్సన్, 9.00 చిత్ర పట్ పే. 9.15 ఉర్దూలో వార్తలు, 10.30 జన గణ మన, ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

416.7 మీ (720 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళధ్వని. 6.30 నేటి కార్యక్రమ వివరణ. 6.40 ఆంగ్లంలోవార్తలు. 6.45 సంగీతం 6.15 సంగీత రూపకం. 9.45 ఎస్, రామస్వామి: గాత్రం, 10.30 పామాలై. 10.55 ఆంగ్లంలోవార్తలు. మ॥ 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం, సా॥ 5.30 కార్మికులకార్యక్రమం. 6.00 విరామసంగీతం, 6.15 కార్యక్రమవివరణ. 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదారులకు, 8.15 దుబాస్ మీరు: నాటిక, 8.40 విరామ సంగీతం 9.00 ఆంగ్లంలోవార్తలు. 10.35 జనగణ మన, ప్రసారసమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ 6.55 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 మద్రాస్ ఏ వరె. 8.00 ఆంగ్లంలో వార్తలు. మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు. 6.05 మద్రాస్ ఎ వరె, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత మంజరి, 7.30 చిత్రగానం, 8.30 రేడియో న్యూస్‌రీల్, 8.40 విరామసంగీతం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే. 10.35 వాతావరణ సూచన, జనగణ మన, ప్రసారసమాప్తి.

నాగార్జున జిల్లా ఏర్పాటుకు ప్రభుత్వం సూచన లేదని శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటన

నిడుదవోలు, డిసెంబరు 1 — విజయపురి కేంద్రంగా నాగార్జున జిల్లాను ఏర్పరచే సూచన ఏదీ తనకు ప్రభుత్వం నుంచి రాలేదని గుంటూరు జిల్లా కలెక్టరుచెప్పినట్టు శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇటువంటి పరిస్థితులలో గుంటూరు, నెల్లూరు, కర్నూలు, నల్గొండ జిల్లాలలో కొన్ని ప్రాంతాలను కలిపి నాగార్జున జిల్లాగా మలచే ప్రతిపాదనపై ఎటువంటి చర్య గైకొనే అవకాశం లేదని శ్రీ కోటయ్య పేర్కొన్నారు.

మార్కాపురంలో శ్రీమతి జి. సుబ్రహ్మణ్యం మృతి

మార్కాపురం, డిసెంబరు 1—స్థానిక కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ జి సుబ్రహ్మణ్యం భార్య 23వ తేదీ హఠాత్తుగా మృతి చెందారు.

ఒంటిగంటవేళ దేవుడికి పూజ చేసుకుంటూ వుండగా హఠాత్తుగా అమె గుండెపోటు వచ్చి పడిపోయారు.

ప్రిన్సిపాల్ శ్రీ సుబ్రహ్మణ్యం కాలేజి నుంచి ఇంటికివచ్చి ఆమె పడిపోయి వుండటం చూచి, డాక్టర్లకు కబురుపెట్టారు. అయితే వారు వచ్చేలోగానే ఆమె మరణించారు.

మంచి ప్రిన్సిపాల్‌గా పట్టణంలో పేరు తెచ్చుకొంటున్న శ్రీ సుబ్రహ్మణ్యంగారికి ఇలా హఠాత్తుగా కళత్ర వియోగం కలిగినందుకు పౌరులు విచారం వ్యక్తపరచారు.

శ్రీ సుబ్రహ్మణ్యం వయసు 41 సంవత్సరాలు. అయిన భార్య వయసు 38 సంవత్సరాలు.

గుడివాడ, కైకలూరు తాలూకాలలో వరికి ములకదెబ్బ

రాలిపోతున్న ధాన్యం కొనుగోలుకై ఏర్పాట్లకు విజ్ఞాపన

గుడివాడ, డిసెంబరు 1— ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర యూత్ ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీ పిన్నమనేని భూపతిరాయుడు ఒక ప్రకటనలో కృష్ణాజిల్లా గుడివాడ తాలూకాలోని చందాలు, అంగలూడు, పెదఎంజ, కైకలూరుపాడి, చిరివింతల, గుడ్డవల్లేరులోని కొంత ప్రాంతం, రుదిలర గ్రామాలు; కైకలూరు తాలూకాలో కొంత ప్రాంతం ఇటీవల కురుస్తున్న గురయి ఇంతవరకు కూడా ఎరి పొలాలలో నీరు తగ్గక కోలలు పడలేదని. గడ్డి క్రుళ్ళిపోయి పనికి రాదనుకుంటున్నారని. "బి. ఆర్. 8" "బి ఆర్. 5" వండలను ఎక్కువ నష్టం వాటిల్లినదని తెలియజేశారు.

పూర్తిగా శిస్తు రెమిషన్ ఇవ్వవలసిన దిగా శ్రీ భూపతిరాయుడు ప్రభుత్వాన్ని కోరారు.

వంటలు, పశువుల బీమా పథకాన్ని అమలు చేయవలసినదిగా పశువుల సంరక్షణ రైతాంగం ఆందోళన చేస్తున్నారని. ప్రభుత్వం ఇప

క్రీడాభిరామం

కార్ల పోటీలో ఇద్దరికి ప్రమాదం

లండన్—సిడ్నీల మధ్య ప్రయాణం; కార్లు ఇండియాలో ప్రవేశం

ఆగ్రా, డిసెంబర్ 1—లండన్ నుంచి సిడ్నీ వరకు జరుగుతున్న కార్ల ప్రయాణపు పోటీలో బ్రిటన్‌కు చెందిన రాజర్స్, షెన్నర్ట్‌లు నేటి తెల్లవారుఝామున ఆగ్రా—కాంద్రాల మధ్య ఇరవై అడుగుల లోతులో వారి కారు పడిపోగా తలకు దెబ్బలు తగిలి గాయాలు.

వీరికారు ఒక లెవెల్ క్రాసింగ్‌వద్ద మలుపు తిరగడంలో విఫలంకాగా ఈప్రమాదం జరిగింది.

కారు పూర్తిగా చెడిపోయింది.

హరిపర్ బజ్‌వద్ద జరిగిన మరొక ప్రమాదంలో చూడడానికివచ్చిన ఆరుగురికి గాయాలు తగిలినాయి.

అయితే ఆ కారు డ్రైవరు క్రిందకుదిగి అక్కడవున్న పోలీసు అధికారితో "షిక్ హాండ్" ఇచ్చి తన ప్రయాణం కొనసాగించాడు.

ఈ పోటీలో పాల్గొంటున్న కార్లలో మొట్టమొదటగా నిన్న రాత్రి 8.45 కు జె. సి. టైలర్ కారు ముందుగా ఇక్కడికు వచ్చింది.

తరువాత పోలిష్ కారువచ్చింది.

పాకిస్తాన్ నుంచి ఇండియాలోకి వచ్చిన మొట్ట మొదటి పోటీ కారు హెయిలర్‌దే.

భారత సరిహద్దు నుంచి ఢిల్లీ వరకు తన ప్రయాణం సునాయాసంగా జరిగిందని, పాకిస్తాన్‌లో తమపై రాళ్లు విసిరినారని మైకెల్ టైలర్ చెప్పాడు.

ఇనం చూపించిన ఉత్సాహానికి అనందానికి పట్టపగ్గాలు కాకపోయినాయి. ఒక దశలో పోటీదారులకు చికాకు కూడా కలిగింది. వారికి తమ కార్లను 'పార్క్' చేసుకొని దిగడానికి కూడా దుస్తరమై పోయింది.

ఈ లండన్ సిడ్నీల మధ్య జరుగుతున్న కార్ల పోటీలో పాల్గొంటున్న ఒక డ్రైవరు భార్యని మొన్న రాత్రి అక్సిడెంట్ పొరి మేరు వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించింది.

పోలీసులు ఈ విషయాన్ని ఆమె భర్తకు తెలియజేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఆ కారులో ఆ సమయంలో ఆమె ఒక్కటే వున్నది.

ఢిల్లీ-బొంబాయిల మధ్య కారు ప్రయాణం చాలా ఇబ్బందిగా వుంటుంది. పంజాబ్ యమునా లోయల మధ్యగల మైదాన పాంతాలలో మాత్రం సులభంగా ప్రయాణం సాగుతుందని ఒక పోటీదారుడు పేర్కొన్నాడు.

భారత స్కూల్ పిల్లల క్రికెట్ జట్టు

క్వీన్స్‌లాండు జట్టుపై విజయం

బ్రిస్బెన్, డిసెంబర్ 1—ఇక్కడ పర్యటిస్తున్న భారత స్కూలు పిల్లల క్రికెట్ జట్టు నిన్న క్వీన్స్‌లాండ్ సోసియేషన్ పాఠశాల జట్టును నిన్న ఇన్నింగ్స్ 21 పరుగుల తేడాతో ఓడించి తమ పర్యటనలో రెండవ విజయం సాధించుకొన్నారు.

ఇంతవరకు ఆడిన మూడు మ్యాచ్‌లలో ఒక పోటీని డ్రాగా తేల్చివేశాడు.

అంపైర్‌పై ఆధారపడిన ఒలింపిక్ హాకీ

కర్నూలు, డిసెంబరు 1— ఇటీవల జరిగిన మెక్సికో ఒలింపిక్ హాకీ పోటీలలో ఇండియా, ఆస్ట్రేలియాలు సెమీఫైనల్స్‌లో పోటీ పడ్డాయి ఆస్ట్రేలియా లెఫ్ట్ బ్యాక్ జిమ్ మేసన్ గోల్ పైపుకు కొట్టబడిన బంతిని తన చేతితో (అరచేతితో కాదు) అడ్డుకున్నాడు. అందుచేత ఇండియన్ అంపైర్ శ్రీ ఎల్. సింసీ పెనాల్టీ స్ట్రోక్ కొట్టడానికి అనుమతించాడు. దానివలితంగా మన అటగాడు ఒక గోలు సాధించాడు. పెనాల్టీ స్ట్రోక్‌ల వల్ల గోలుని సాధించడంలో మనవారు నేర్పరులని అందరికి విదితమే.

అయితే ఆట తుదిఘట్టంలో రెండు జట్ల స్కోరు సమంగా వున్నపుడు, మన ఆటగాడు గోలుని సుమీద నిలబడి బ్యాట్‌తో బంతిని అడ్డుకొనగా ఎంపైర్ పెనాల్టీ స్ట్రోక్ బదులుగా పెనాల్టీ కార్నర్ అనుమతించాడు. దీనివల్ల పెనాల్టీ స్ట్రోక్‌లతో కాకుండా షార్ట్ కార్నర్‌ల వల్ల గోల్ సాధించడంలో నిపుణులైన ఆస్ట్రేలియా లెఫ్ట్ బ్యాక్ బ్రయాన్ క్రాస్‌కు మంచి అవకాశం లభించింది.

నియమం ప్రకారం అంపైర్ పెనాల్టీ కార్నర్‌కు కాకుండా పెనాల్టీ స్ట్రోక్‌కు మాత్రమే అనుమతించి వున్నట్లయితే మన అదృష్టం ఇంకోవిధంగా వుండేది.

దానివలన అవగాహనఅయ్యేదేమిటంటే రెండు సమ ఉజ్జీ జట్లు పోటీ ఎదినప్పుడు గెలుపు అంపైర్‌పై ఆధారపడి వుంటుంది.

ఈ విషయాన్ని నేడిక్కడ శ్రీ పి. వానునాయుడు ఒక పత్రికా ప్రకటనలో వివరించాడు.

దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ క్రీడలు

విజయ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు ఛాంపియన్ షిప్

విజయవాడ, డిసెంబర్ 1— దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ క్రీడలు మొన్న, నిన్న ఇక్కడ రైల్వే స్టోర్సు గ్రౌండ్స్‌లో జరిగాయి.

విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ జట్టు ఛాంపియన్‌షిప్పును సంపాదించింది.

వ్యక్తిగత ఛాంపియన్ షిప్పు విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన శ్రీ అబ్దుల్ గఫూర్ ఖాన్ శ్రీ ఎం. బాలసుబ్రహ్మణ్యం ప్రభృతులు దాచుకొన్నారు.

బహుమతి ప్రదానోత్సవ సభకు శ్రీ ఎ. ఆర్. సుందర్ రాజన్ అధ్యక్షత వహిస్తూ క్రీడలు నిర్వహణ విషయంలో క్రీడాకారులు సహాయ సహకారాలు అత్యంతం కాగలవని తెలియచేశారు.

తొలుత డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఆర్. శ్రీనివాసన్ స్వాగతం చెపుతూ ప్రస్తుతం వున్న రైల్వే క్రీడాస్థలం సరిపోదని, మున్ముందు సత్యనారాయణపురంలో రైల్వే కాలనీలో తగినంతగా కాళీస్థలం కలదని అక్కడ సకల సౌకర్యాలతోకల స్టేడియం నిర్మాణానికి పూనుకొనవలసి వుందని తెలియజేశారు.

శ్రీమతి సుందరరాజన్ వెనేతలకు బహుమతులు అందచేశారు.

శ్రీ జె. కె. తాపాన్ వందన సమర్పణ చేశారు.

బొగ్గు గని కార్మికుల ఫుట్‌బాల్ పోటీలు

రురియా జట్టుకు విజయం

కొత్తగూడెం, డిసెంబరు 1— అయిదు రోజులపాటు ఉత్సాహవంతంగా జరిగిన అఖిల భారత బొగ్గు గని కార్మికుల ఫుట్‌బాల్ టోర్నమెంటు ముగిసినది. బొగ్గు గని కార్మిక సంక్షేమ శాఖవారి ఆధ్వర్యాన నిర్వహించిన ఈ పోటీలో ఎనిమిది జట్లు పాల్గొన్నాయి. అవి: మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, అస్సాం, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, రురియా, హజారిబాగ్, ఆంధ్రప్రదేశ్.

మధ్యప్రదేశ్‌లోని చిరిమిరి కాలరీలోని కురానిమా గ్రౌండ్సులో జరిగిన ఈ పోటీలో రురియా జట్టువారు ఫైనల్స్‌లో గెలిచి ట్రోఫీని సాధించారు. వారు హజారిబాగ్ జట్టును 3:2 స్కోరుతో ఓడించారు.

ఉత్తమ క్రీడా నైపుణ్యం ప్రదర్శించిన కారణంగా అస్సాం జట్టుకు కూడా ప్రత్యేక బహుమతివిచ్చారు. ఉత్తమ ప్రమోషణను పాటించిన కారణాన అస్సాం జట్టుకు కూడా ప్రత్యేక బహుమతి లభించినది

ఉత్తమ క్రీడాకారులుగా రురియా, ఒరిస్సా జట్లలోని ఇద్దరు క్రీడాకారులకు బంగారు పతకాలు విచ్చారు.

కేంద్ర కార్మికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్. పి. జామిర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీమతి జామిర్ బహుమతి ప్రదానం కావించారు.

కోల్ మైన్సు వెల్ఫేర్ కమిషనరు శ్రీ ఎస్. ఎస్. పాండే సభకు అధ్యక్షత వహించారు. జాతీయ బొగ్గుగనుల అభివృద్ధి మండలి డిప్యూటీ కమిషనర్ శ్రీ మహీప్ సింగ్ తొలుత స్వాగతం పలికారు.

ఇబ్బర్టు బొగ్గు గనుల డిప్యూటీ కమిషనరు శ్రీ ఎస్ ఎస్. ఖాన్ వార్షిక వందన సమర్పణం చేశారు.

శ్రీ కాకుళం జిల్లా విద్యార్థుల ఆటల పోటీలు

టెక్కిలి, డిసెంబర్ 1— స్థానిక జిల్లాపరిషత్ హయ్యర్ సెకండరీస్కూలు గ్రౌండ్సులో జిల్లా పాఠశాల ఆటల పోటీలు జరిగాయి నవంబరు 16వ తేదీ నుంచి 19వ వరకు జరిగిన ఈ పోటీలను టెక్కిలి సబ్ కలెక్టర్ శ్రీ టి. ముసిపెంకటప్ప ప్రారంభోత్సవం చేశారు.

చివరి రోజున జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు శ్రీ ఎస్. సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వి. జనార్దనరావు పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు వంచిపెట్టారు.

టెక్కిలి జడ్. పి. హయ్యర్ సెకండరీ స్కూలు ఇంటర్ గేమ్సు ఛాంపియన్ షిప్ పీఠాన్ని గెలుచుకొన్నది.

ఇంటర్ ఫుట్‌బాల్, కబడీ బ్యాట్‌మింటన్ పోటీలలో నరసన్నపేట జడ్. పి. హయ్యర్ సెకండరీ పాఠశాల ఛాంపియన్ షిప్ సంపాదించింది. ఇంటర్ కొక్కొ, చెస్సు కాయిట్‌లలో జడ్. పి. హెచ్. సెకండరీ పాఠశాల, పలాస, ఇంటర్ వాలీబాల్ పోటీలో పార్వతీపురం జడ్. పి ఎస్. పి స్కూలు గెలుపొందాయి. శ్రీ జె. ఎల్. నారాయణ వందన సమర్పణ చేశారు.

కాకినాడ ఫుట్‌బాల్ టోర్నమెంటు

కాకినాడ, డిసెంబర్ 1— ఇక్కడ జరుగుచున్న కాకినాడ ఫుట్‌బాల్ లీగ్ టోర్నమెంటులో విన్నాయి. స్థానం రంగరాయ మెడికల్ కాలేజి జట్టును ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ మూడవ బెటాలియన్ 2-1 గోలుల తేడాతో ఓడించింది.

హైదరాబాద్ రవీంద్రభారతిలో కడచిన 27 వ తేదీన జానపద నృత్యప్రదర్శన లిచ్చిన సోవియెట్ కళాకారులు

కృష్ణాజిల్లాలో వ్యవసాయ పథకాలు

ప్రపంచ బ్యాంకు ఆర్థికంగా సహాయపడాలని రైతుల అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 1— కృష్ణా జిల్లాలో వివిధ వ్యవసాయక అభివృద్ధి పథకాలకు ప్రపంచ బ్యాంకు సహాయం లభించేందుకు తోడ్పడవలసినదిగా అధికార, అనధికార ప్రముఖులు నేడు ఇక్కడ పర్యటించిన ప్రపంచ బ్యాంకు క్రెడిట్ మిషన్ సభ్యులు శ్రీ జంగ్‌మన్‌ను కోరారు.

ప్రస్తుతం అమలులో వున్న పథకాలు 1970 నాటికి పూర్తికాగలవని. అవి సత్ఫలితాలను ఇవ్వ లేవనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఈ పథకాల మంచిచెడ్డలను గురించి తన వ్యక్తిగత అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చడానికి నిరాకరించారు.

భూగర్భ శాస్త్రజ్ఞులు, ఇంజనీరు వివిధ పథకాలను గురించి శ్రీ జంగ్‌మన్‌కు వివరించారు.

ఉన్న సాధన సంపత్తితో సమర్థవంతంగా కృషి జరుగుతున్నట్లు శ్రీ జంగ్‌మన్ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

గుడివాడ, కంకిపాడు, ఉయ్యూరు, నూజివీడు, గన్నవరం ప్రాంతాలలో కొనసాగిస్తున్న వ్యవసాయాభివృద్ధి పథకాలను భూగర్భ నుంచి నీరును వెలికితీసేకార్యక్రమాలను గత మూడు రోజులుగా ఆయన పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకొన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. కాప్తి, అగ్రికల్చరల్ రీ సైనాన్స్ కార్పొరేషన్ ప్రతినిధి శ్రీ రామానుజం, జాయింట్ రిజిస్ట్రార్ శ్రీఅబిద్ హుసేన్ రజ్వీ ప్రభృతులు ఆయన వెంట వున్నారు.

ఉయ్యూరు, నూజివీడు క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ, విజయవాడ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులను ఆయన సందర్శించి పనిచేసే తీరు తెన్నులు తెలుసుకొన్నారు.

విజయవాడలో మరొక నర్సింగ్ హోం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబర్ 1 — విజయవాడ పాతబస్తీలో శ్రీ వెంకటేశ్వర సర్జికల్, మెటర్నిటీ నర్సింగ్‌హోంకు పాండుచేరి మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ డి. జగన్నాథరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

సమావేశానికి డాక్టరు పి. న్న మ నే వి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

డాక్టర్ కె. సాంబశివరావు, కాకరపర్తి భావనారాయణ, శ్రీ నాగభూషణరావు ప్రభృతులు నర్సింగ్‌హోం అభివృద్ధిని ఆకాంక్షించారు.

డాక్టర్ పి. రాధాకృష్ణమూర్తి అతిథులకు సత్కారాలు చేశారు.

విజయవాడలో షోరూంకు ప్రారంభోత్సవం

విజయవాడ, డిసెంబరు 1— శ్రీ లక్ష్మీ బ్రదర్స్ షేవ్ ఇండస్ట్రీస్ షోరూంకు శాసన సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు నిన్న సాయంత్రం ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

తెనాలి స్టేట్ బ్యాంకు ఏజెంటు శ్రీ ఆర్. గణేశన్ సమావేశానికి అధ్యక్షత వహించారు. పొట్టయిటర్ శ్రీ అద్దంకి సుబ్బారావు స్వాగతం చెప్పారు.

గోదావరి రైలు-రోడ్డు వంతెన

రాజమండ్రి, నవంబర్ 30—గోదావరి నదిపై రాజమండ్రివద్ద నిర్మింపబడుతున్న రైలు రోడ్డు వంతెన నిర్మాణం పూర్తగతిని ఎరిశీలించడానికి హుల్లీ, బెల్గాం నుంచి వ్యతికా విలేకరుల బృందం ఒకటి మొన్న ఇక్కడకు వచ్చింది. ప్రజా సంబంధాల శాఖ అధికారి శ్రీ హెచ్. కె. చిట్టా విజయవాడ డివిజన్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎ. పి కూడా వీరి వెంట వున్నారు.

డివిజనల్ ఇంజనీర్ శ్రీ పి. కె. శ్రీనివాసన్ ఈ బృందానికి బ్రిడ్జి నిర్మాణ కార్యక్రమం గురించి వివరించాడు.

నాల్గవ ప్రణాళికలో విశాఖకు గోదావరి నీరు

మేఘాద్రిగెడ్డపై రెండు కొత్త వంతెనల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ప్రకటన

రేవు సాధించిన బృహత్తర కృషికి కేంద్ర మంత్రి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, డిసెంబరు 1—

ఒకప్పుడు లోటు బడ్జెటుతో నడిచిన విశాఖపట్టణం రేవు నేడు మిగులు బడ్జెటుతో పనిచేస్తున్నదని, అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుబడిని పెట్టడంలో స్వయం సమృద్ధిని సాధించిందని కేంద్ర నౌకా వాణిజ్య శాఖ మంత్రి డాక్టర్ వి. కె ఆర్. వి రావు పేర్కొన్నారు.

ఇక్కడ మేఘాద్రిగెడ్డపై రోడ్డు రైలు వంతెనకు ప్రారంభోత్సవం చేస్తూ డాక్టర్ రావు 31 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న బొటర్ హార్బర్ పథకం పూర్తి కావడంతో ఇండియాలో వున్న రేవులలో మిక్కిలిలోతు అయిన రేవు కాగలదని, బొంబాయి, కలకత్తా, మద్రాసు రేవులలోనికి రాలేని పెద్దనౌకలు కూడా ఈ రేవులోనికి రాగలవని వివరించారు.

ఇండియాకు రెండవ "గేట్ వే"గా విశాఖపట్టణం అభివృద్ధి చెందుతున్నదని, తూర్పు తీర ప్రాంతంలో పెద్ద పారిశ్రామిక కేంద్రంగా తయారుకాగలదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు కూడా సభలో వున్నారు.

ఇండియాలోని నౌకా రవాణా విధానంలో విశాఖపట్టణం రేవు గణనీయమైన స్థానం పొందినదని, 1934—35 లో మూడు లక్షల టన్నుల మాత్రం రవాణా చేయగలిగిన పోర్టు ఈనాడు 85 లక్షల టన్నులు రవాణా చేయగలుగుతున్నదని ఆయన అన్నారు.

"ఈ కొత్త వంతెనలు రేవు, పడమటి విభాగంలోని పారిశ్రామిక కేంద్రాలతో, తూర్పు ప్రాంతానికి ఆర్థిక సంబంధాలను పెంపొందించడానికి ఉపయోగ పడగలవు. కార్గో రవాణా వంటి వాటిని త్వరగా చేయడానికి ఈ వంతెనలు సదుపాయాలు కల్పించగలవు.

"1975-76 నాటికి రేవు నుంచి సంవత్సరానికి 210 లక్షల టన్నులు రవాణా జరుగగలదు. చతుర్థ ప్రణాళికా కాలంలో రేవు ఆధునికీకరణ పథకాలు, తక్కువ పెట్టుబడులతో ప్రస్తుతం వున్న రేవు సౌకర్యాలను మెరుగు పరచడం వంటి కార్యక్రమాలను ప్రారంభించగలం.

"బెలదిలా గనుల నుంచి వచ్చే ముడి ఇనుము ఎగుమతికి తగినట్టుగా రేవును అభివృద్ధి పరచడం జరుగుతుంది. ఇందు నిమిత్తం రెండవరేవుమార్గం నిర్మించేవంతెనలను గురించి పరిశీలిస్తున్నారు" అని ఆయన చెప్పారు.

జపాన్ విపణుల బృందం విశాఖపట్టణం గంగవరంల వద్ద పరిశీలన జరిపి విశాఖపట్టణం వద్ద బొటర్ హార్బర్ నిర్మించాలని చెప్పినట్టు ఆయన వెల్లడించారు.

లక్ష, లక్షన్నర టన్నులు బరువుకలిగిన టర్ కిరియర్ లో గంటకు ఎనిమిది వేల టన్నుల ముడిఇనుమును లోడ్ చేయగలిగిన విధంగా రూపొందించబడిన బొటర్ హార్బర్ పథకానికి ప్రభుత్వం అమోదించినట్టు ఆయన తెలిపారు.

"ఇండియాలో వున్న మిక్కిలి లోతు అయిన రేవులలో ఇది ఒకటి కాగలదు. బైలదిల్లావద్ద లభ్యమయ్యే ముడి ఇనుమును ప్రపంచ మార్కెట్‌కు అందించడంలో ప్రముఖ పాత్ర వహించి దేశంలో వి రేవు పట్టణాల అభివృద్ధిలో ప్రముఖ స్థానం వహించగలదు" అనిడాక్టర్ రావు చెప్పారు.

పట్టణంలో పారిశ్రమలు ఎక్కువగా పెరగడం, నౌకల రాకపోకలు పెరగడంవల్ల త్రాగు నీటి సరఫరా ఒక సమస్య అయినదని ఆయన అన్నారు. ఈ విషయంలో అవసరమైన చర్యలు గైకొనవలసిందిగా ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

4.08 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న డ్రైడాక్ ప్రాజెక్టు తూర్పు తీర ప్రాంతంలో తెల్లా పెద్దదని 1970 నాటికి పూర్తి కాగలదని అయన చెప్పారు. అయితే షిప్‌యార్డ్ పెక్కు ఇబ్బందులను ఎదుర్కొంటున్నదని, ఆర్థిక స్థితిని మెరుగు పరచడానికి తగిన చర్యలు గైకొనాలని ఆయన చెప్పాడు. కార్మికుల సమస్యలను తగిన విధంగా పరిశీలించి జీతాల సవరింపు వంటి సమస్యలను పరిష్కరించాలని ఆయన సూచించారు.

పారిశ్రామిక కేంద్రాలలో ప్రజాంతర, క్రమశిక్షణను కాపాడాలని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమస్యలను కార్మికులతోశాంతియుత సంబంధాలు కలిగివుండడం అవసరమని పేర్కొన్నారు. సంవత్సరానికి కనీసం అరు నౌకలు తయారు చేయ కలిగి వుండాలని ఆయన అన్నారు.

కార్మికుల తరచు చిల్లర విషయాలకు కూడా తగాదాకు దిగరాదని ఆయన అన్నారు. యజమానులు, కార్మికుల మధ్య సంబంధం భార్యాభర్తల సంబంధం వంటిదని ఆయన అభివర్ణించారు.

విశాఖపట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలని ఆయన మున్సిపాలిటీవారిని కోరారు. పట్టణం టౌన్ ప్లానింగ్ ట్రస్టుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయగలదని ఆయన చెప్పారు. గోదావరి జలాలను విశాఖకు మళ్ళించే పథకాన్ని చతుర్థ ప్రణాళికలో చేపట్టగలమని ఆయన తెలియజేశారు.

పట్టణంలో నీటి సరఫరా మెరుగుపరచేందుకు మూడు లక్షల వ్యయంతో మేఘాద్రిగెడ్డ ప్రాజెక్టు నిర్మించే ప్రతిపాదన ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు ఆయన చెప్పారు.

నీలేరు ప్రాజెక్టుకు మరొక 18 కోట్లు వెచ్చించిగలమని, అది చతుర్థ ప్రణాళిక పూర్తి అవుతుందని అప్పుడు రాష్ట్రానికి విద్యుచ్ఛక్తి కొరతవుండబోదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుకు ఆయన కృతజ్ఞత తెలియజేస్తూ త్వరలో విశాఖపట్టణం రేవు బొంబాయి రేవు కంటె కూడా ముఖ్యమైన రేవు కాబోతున్నదని అన్నారు.

ప్రారంభంలో పోర్టు ట్రస్టు చైర్మన్ శ్రీ హెచ్. సాంబమూర్తి సభికులకు స్వాగతం చెప్పారు.

పోర్టు ట్రస్టు చీఫ్ ఇంజనీర్ శ్రీ ఎల్. సుబ్బారావు వందన సమర్పణ కావించారు

సింహళ ప్రధాని చండీఘర్ రాక

చండీఘర్, డిసెంబరు 1— సింహళ ప్రధాని శ్రీ డడ్లీ సేనానాయకే నేటి ఉదయం ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడికువచ్చాడు.

చండీఘర్ విమానాశ్రయంలో ఆయన గౌరవార్థం ఇచ్చిన సైనిక వందనం స్వీకరించిన తరువాత బ్రాహ్మణ్ ప్రాంతానికి వెళ్ళారు. పంజాబ్ గవర్నరు సహోదరుడు శ్రీ ఆర్. సి. వి. పి నరోన్హా ఆయన వెంట వెళ్ళారు.

విమానాశ్రయం వద్ద హరియానా గవర్నర్ బి. ఎన్. చక్రవర్తి, హరియానా రాష్ట్రాల సీనియర్ ఉద్యోగులు సింహళ ప్రధానికి స్వాగతం ఇచ్చారు.

జగిత్యాల, డిసెంబరు 1 —వర్షాలు, పాదరక్షలతయారీ మున్నగు అయ్యే పరిశ్రమలలో నూతన విధానాలను తెలియజెప్పే సంచారక బృందాలు జగిత్యాలలో నవంబర్ 21 నుంచి 23వ తేదీ వరకు ప్రదర్శనలిచ్చాయి. అయ్యే పరిశ్రమల సంస్థ, హైదరాబాద్‌వారిచే ఈ కార్యక్రమం నిర్వహింపబడింది. ఏడ్లా ఆఫీసరు శ్రీ బాబూరావు దానికి ఇన్‌ఛార్జిగా వున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో మూడు గ్రామాలపై ఉగ్రవాదుల దాడి

హైదరాబాద్, డిసెంబర్ 1—శ్రీకాకుళం జిల్లాలో ఉగ్రవాదులు మూడు గ్రామాలలో ఇటీవల దాడిచేసినట్టు పోలీసు వర్తమానం మొన్న ఇక్కడికిఅందింది.

కాసిబుగ్గ పోలీసు స్టేషన్ విభాగంలోని గరుడబద్రి గ్రామంలో జరిగిన దాడిలో 70 మంది ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేసి వారు దొచుకున్న 400 లోను రెండు వందల రూపాయలను పోలీసులు రాబట్టుకున్నారు.

ఎలెపెన్ పేట కురుపామ్ పోలీసు స్టేషన్ల విభాగాల్లోవున్న పెద్దగుటపలి, దుడ్డకల్లు గ్రామాల్లో దాడులు జరిపి 20 వేల రూపాయలు, 27 వేల రూపాయలు వరుసగా ఆయా గ్రామాలలో దొచుకున్నారు.

ఈ రెండు గ్రామాల్లో దాడిచేసినట్టు అనుమానించబడుతున్న 54 మందిని పోలీసు అధికారులు పరిశీలిస్తున్నారు

2,500 మార్కెం రాబట్టుకొనగలిగారు

తుపాను బాధితులకు సహాయం

బందరు, గుడివాడ, దివి తాలూకాలలో

బందరు, డిసెంబర్ 1 — బందరు, దివి, గుడివాడ తాలూకాలలో ఇటీవల సంభవించిన తుపాను వల్ల నష్టపడినవారికి ఇళ్ల మరమ్మతులకు నిమిత్తం ఇంతవరకు ఒక లక్ష అరువేల రూపాయలు కృష్ణాజిల్లా కలెక్టర్ ద్వారా ఇవ్వబడినవని ఇక్కడ అధికారయంత్రంగా తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో తుపానువల్ల దెబ్బతిన్న తదితర బాధితులకు నగదు సహాయం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తున్నది.

రెండువేలు విలువగల రాగివైర్ల పట్టివేత

బందరులో సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, డిసెంబర్ 2—స్థానిక జవ్వాది పేటకు చెందిన షేక్ గఫూర్, షేక్ ఉస్మాన్, షరీఫ్, షేక్ మస్తాన్‌లను రాబర్ట్‌సన్ పేటలోని బంగారం కరిగించే కొట్లువద్ద పట్టుకొని వారి నుంచి రెండువేల రూపాయల విలువగల రాగి, తపాలా రాగి వైర్లను స్వాధీనం చేసుకున్నారు. బందరు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె శ్రీనివాసరావు చిలకలపూడి సబ్ ఇన్‌స్పెక్టర్ సహాయంతో వీరిని అరెస్టుచేయడం జరిగింది.

బందరు, వడ్లమన్నాడు, చిలకలపూడి, పులిపర్రి రోడ్డుమధ్య మూడు నెలల నుంచి ఈ దొంగతనాలు జరిగాయని. బందరులో వాటిని అమ్మివేశామని పట్టుబడినవారుఒప్పుకున్నారు.

పోలీసు దర్యాప్తు జరుగుతున్నది.

విద్యార్థులచే ఉపాధ్యాయుడి పదవుల నిర్వహణ

ఫీరుపోలు, డిసెంబరు 1 — ఫీరుపోలు తాలూకా గుండుగొలను జిల్లా పరిషత్ హైస్కూలులో నవంబరు 20వ తేదీన "విద్యార్థుల దినోత్సవం" జరిగింది ఆ రోజున హెడ్‌మాస్టర్ నుంచి ప్యూను వరకు గల వివిధ పదవులను విద్యార్థులు తామే స్వయంగా నిర్వహించారు. ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులు తెలుగు టీచర్లుగా, లెక్కలు, సైన్సు, సోషల్ స్టడీస్ అసిస్టెంట్లుగా పనిచేసి పాఠాలను బోధించారు. బాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ఎ. వెంకటేశ్వరరావు ఈ క్లాసుల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థి ఉపాధ్యాయులు మంచి క్రమశిక్షణతో వాటిని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులైన శ్రీ బి. సాంబశివరావు ఇటువంటి నూతన విధానం గురించిన సమాచారాన్ని భారతీయ విద్యావిధాన పరిశోధన మండలివారిచే ప్రచురింపబడిన "విద్యావిధానంలో కొత్త పద్ధతులు" అనే మాగజైన్ నుంచి సేకరించారు. ఇంతవరకు ఈ ప్రయోగాత్మక కార్యక్రమం ఉత్తర ఆంధ్రదేశంలో మాత్రమే నిర్వహింపబడింది.

ప్రపంచ శాంతికి ఇండో-సోవియెట్ సంబంధాలు

పటుతరం కావాలని రాజమండ్రి ఇన్కమ్ సభలలో పలువురు ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

రాజమండ్రి, డిసెంబరు 1— భారత దేశంతో మైత్రీ సంబంధాలకు విఘ్నంగా రష్యా పట్టి మాటలలో గాక సాంకేతిక విద్య, పారిశ్రామిక, వ్యవసాయరంగాలలో స్వయం సమృద్ధత సాధించడానికి సహాయపడుతున్నదని విన్న సాయంత్రం ఇక్కడ ఇండో సోవియెట్ మైత్రీ సభలో ఆహ్వాన సంఘం చైర్మన్ శ్రీ పి వీరభద్రరావు అన్నారు.

డాక్టర్ ఎ.ఎ.జి. తిలక్ సభలకు అధ్యక్షత వహించారు.

శ్రీ కొడాలి ఉమామహేశ్వరరావు "మహా మైత్రి"గేయం ఆలపించడంతో సభ ప్రారంభమైంది.

మన దేశం విజంగా అభివృద్ధి సాధించాలంటే, ప్రపంచ శాంతి సాధించాలంటే రష్యాతో మైత్రీ సంబంధాలను పటిష్టం చేసుకొనాలని శ్రీ వీరభద్రరావు వక్కాణించారు.

ఆంధ్రప్రదేశ్ లిటరరీ అకాడమి కార్యదర్శి శ్రీ ఎల్. ఎన్. గుప్తా సభలను ప్రారంభించారు.

భారత, రష్యా దేశాల మధ్య స్నేహ సంబంధాలు నిర్వర్తపడడానికి అవిరళ కృషి చేసిన ఉభయ దేశాల జాతీయ నాయకులను శ్రీ గుప్తా ప్రస్తుతించారు.

రెండుదేశాల ప్రజలు ఒకరినొకరు దగ్గరకాలంగా ఎరుగున్నారని, భారత స్వాతంత్ర్యోద్యమానికి కావలసిన ఉత్తేజం రష్యాలో నాయకుల రాజకీయోద్యమం నుంచి లభించిందని ఆయన చెప్పారు.

దేశానికి స్వాతంత్ర్యం రాకముందే రష్యా సిద్ధాంతాలను ఇండియాలో వ్యాపింపచేసిన నెహ్రూ, బోసులను శ్రీ గుప్తా స్మరించారు.

అమెరికానుంచి పొందుతున్న సహాయానికి, రష్యానుంచి పొందుతున్న సహాయానికి చాలా తేడా వున్నదని. అన్ని రంగాలలోను స్వయం సమృద్ధతకోసం ఇండియాకు రష్యా సహాయం చేస్తున్నదని ఆయన అన్నారు.

భారత-సోవియెట్ స్నేహసంబంధాలు పటుతరమైతే ఆఫ్రో ఆసియన్ దేశాలకు మేలు కలుగుతుందని ఆయన అన్నాడు.

సోవియెట్ గ్రంథాలు ఇండియాలో మంచి పలుకుబడిని సాధించాయని. అలానే పెక్కు సంస్కృతిగ్రంథాలు వివిధ రష్యన్ భాషలలోకి అనువదింపబడినాయని శ్రీ ఎల్. ఎన్. గుప్తా చెప్పారు.

రాష్ట్ర ఇన్కమ్ కార్యదర్శి ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి